





# విజయభాను








విశాఖపట్నం, శనివారం 04-05-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 203 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## భయపడకండి.. మేమున్నాం..

### ఫొని బాధితులకు ప్రధాని మోదీ భరోసా



దిల్లీ: ఫొని తుపాను పరిస్థితులపై ప్రధాని నరేంద్ర మోదీ సమీక్ష నిర్వహించారు. తుపాను బాధితులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఫొని ప్రభావిత ప్రాంతాలకు తక్షణ సాయం కింద రూ.1,000కోట్లు కేటాయించామని ప్రధాని మోదీ తెలిపారు. దీనిపై మోదీ మాట్లా డుతూ.. ఫొని బాధిత ప్రజలారా భయపడవద్దు. మేమున్నాం. మీతోనే ఉంటాం. ఫొని విషయమై ఎప్పటికప్పుడు అధికారుల నుంచి సమాచారం తీసుకుంటున్నాం. ప్రజలకు సహాయ సహకారాలు అందించడానికి ఎన్డీఆర్ఎఫ్, ఇండియన్ కోస్ట్ గార్డ్, ఆర్మీ, నేవీ, వాయుసేన సిద్ధంగా

తరువాయి 2లో..



హైదరాబాద్: ఉత్తరాంధ్రపై పెను ప్రభావం చూపించిన ఫొని తుపానుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరా తీశారు. శ్రీకాకుళం జిల్లా పార్టీ నాయకులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్, తమ్మినేని సీతారాం, కిల్లి కృపారాణి, తదితర నేతలతో ఆయన శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. ఉత్తరాంధ్రలో

తరువాయి 2లో..

### ఫోని బాధితులకు

## వైకాపా అండ

- భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు
- తెగిపడిన కరెంటు వైర్లు
- భారీగా అరటి, కొబ్బరి పంట నష్టం
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- హుదుద్ దాటిందనుకుంటే ఫోని పగపట్టింది
- బాధితులను ఆదుకోండి
- పార్టీ నేతలకు జగన్ పిలుపు



## ఫోని ప్రభావమెంతంటే..

ఏపీలో 733 గ్రామాలు వణికాయి .. ప్రాథమిక అంచనాగా 10 కోట్లు నష్టం

783 హెక్టార్ల మేర హార్టికల్చర్ పంట దెబ్బ

182 సెల్‌ఫోన్ టవర్ల పునరుద్ధరణ .. 1,14,504 మందికి ఆహారం పంపిణీ

232 పునరావాస కేంద్రాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు

ఎన్డీఆర్ఎఫ్, ఇండియన్ కోస్ట్ గార్డ్, ఆర్మీ, నేవీ, వాయుసేన నిరంతర సేవలు

ప్రాథమిక అంచనాలను వెల్లడించిన



అమరావతి: ఒడిశా, కోస్తాంధ్ర ప్రాంతాలను వణికించిన ఫొని తుపాను గమనంపై ఆర్టీజీఎస్ అంచనాలు నిజమయ్యాయని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను కదలికలపై ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్ అధికారులు కచ్చితమైన సమాచారం ఇస్తూ ప్రజల్ని అప్రమత్తం చేశారని ప్రశంసించారు.

తరువాయి 2లో..



## ఏపీలో నాలుగు జిల్లాలకు కోడ్ మినహాయింపు

దిల్లీ: ఏపీలో నాలుగు జిల్లాల్లో కేంద్ర ఎన్నికల సంఘం కోడ్‌ను సడలించింది. తూర్పుగోదావరి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు ఈ మినహాయింపు ఇచ్చింది. ఫొని తుపాను నేపథ్యంలో సహాయక చర్యలు, పునరావాస చర్యలు ముమ్మరంగా సాగించేందుకు వీలుగా కోడ్‌ను సడలించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాలు జారీ చేసింది. ఫొని తుపాను దృష్ట్యా సహాయ, పునరావాస చర్యలు చేపట్టేందుకు వీలుగా కోడ్‌ను సడలించాలని ఎన్నికల సంఘానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల విన్నవించిన సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి గోపాలకృష్ణ ద్వివేది కేంద్ర ఎన్నికల సంఘానికి గురువారం లేఖ పంపారు. దీనిపై ఈసీ నాలుగు జిల్లాలకు మినహాయింపు ఇస్తూ నిర్ణయం తీసుకుంది.






## ఏపీపీఎస్సీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించండి

- సంబంధిత శాఖాధికారులకు సూచన
- 106 సెంటర్లు.. 36,944 మంది అభ్యర్థులు
- జిల్లా రెవెన్యూ అధికారి గున్నయ్య



విశాఖపట్నం: ఈ నెల 5 న జరగనున్న ఎపిపిఎస్సి గ్రూప్ 2 సర్వీసెస్ 2019 ను ఎటువంటి ఒడిదడుకులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాల్సిందిగా సంబందిత శాఖల అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఆర్ .గున్నయ్య సూచించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎపిపిఎస్సి గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలకు సంబందించి అనకాపల్లి, విశాఖపట్నంకు చెందిన 106 పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు (చీఫ్ సూపరింటెండెంట్), లైజన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ లైజన్ ఆఫీసర్ల తో పరీక్షా నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం సాయంత్రం డిఆర్ ఒ చాంబర్ లో ఆర్టీసీ, జివియంసి, ట్రాన్స్‌కో, వైద్య ఆరోగ్య, పోస్టల్, పోలీస్ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా డిఆర్ ఓ మాట్లాడుతూ జిల్లాలో విశాఖపట్నం, భీమిలి, అనకాపల్లి, కేంద్రాలలో మొత్తం 106 సెంటర్లలో 36,944 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు. అనకాపల్లి డివిజన్ కు సంబందించి (5) అచ్చుతాపురంలో (1) పరీక్షా కేంద్రాలు, విశాఖపట్నం డివిజన్‌కు సంబందించి

తరువాయి 2లో..

### మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు

## తక్షణ పరిహారం చెల్లించాలి

- రూ.800 కోట్లతో పరిహారం, పునరావాస కార్యక్రమాలు
- కాళేశ్వరానికి అదో గుండెకాయ
- మల్లన్నసాగర్ పనులపై సీఎం కేసీఆర్ సమీక్ష



హైదరాబాద్: మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు యుద్ధ ప్రాతిపదికన పునరావాసం కింద తక్షణ పరిహారం చెల్లించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. పరిహారం ప్రక్రియ ఇప్పటికే చాలా వరకు పూర్తయిందన్న ముఖ్యమంత్రి మిగిలిన ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని సీఎస్ ఎస్కే జోషిని ఆదేశించారు. మల్లన్నసాగర్ జలాశయం పనుల్లో పురోగతి, భూనిర్వాసితులకు ఉపాధి, పునరావాసంపై సమీక్ష నిర్వహించారు. ఈ నెల 11లోపు పరిహారం, పునరావాసం నివేదికను హైకోర్టుకు సమర్పించాలని నిర్దేశించారు. పునరావాసం ప్రక్రియను సీఎస్ స్వయంగా పర్యవేక్షించాలన్నారు. అందుకోసం గ్రామాల వారీగా శిబిరాలను

తరువాయి 2లో..

## వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు.. విచారణకు సుప్రీం ఓకే



దిల్లీ: లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో భాగంగా 50 శాతం వీవీప్యాట్ల స్లిప్పులను లెక్కించాలని 21 పార్టీలు వేసిన రివ్యూ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సుప్రీం కోర్టు అంగీకారం తెలిపింది. ఈ అంశంపై త్వరగా విచారణ జరపాలని ప్రతిపక్షాల తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ముందు ప్రస్తావించారు. ఈ పిటిషన్‌పై వచ్చే వారం విచారణ జరగనుంది.

ఇప్పటికే ఈ అంశంపై దేశంలోని

తరువాయి 2లో..



# స్ట్రాంగ్ రూమ్ కేంద్రాల పరిశీలన



విజయనగరం: సాధారణ ఎన్నికలకు సంబంధించిన ఇ.వి.ఎం., వి.వి.ప్యాట్లను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూములను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరిజవ హర్‌లాల్ పార్వతీపురం సబ్ కలెక్టర్, అసంబ్లీ నియోజక వర్గ ఆర్.ఓ టి.ఎస్.చేతన్‌తో కలిసి పరిశీలించారు. ఫొని తుఫాన్ నేపధ్యంలో వాటి పరిస్థితి క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎస్.కోట, సాలూరు, పార్వతీపురం, కురపాం నియోజక వర్గాల స్ట్రాంగ్ రూమ్‌ల కేంద్రం ఎం.వి.జి.ఆర్. ఇంజినీరింగ్ కళాశాల, విజయనగరం అసంబ్లీ నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్ కేంద్రం పోలీసు శిక్షణా కళాశాలలను పరిశీలించి బధ్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని రక్షణ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఎటువంటి నీరు, గాలి వెళ్ళకుండా రక్షణ కవచాలను పరిశీలించి రక్షణగా ఏర్పాటు చేసిన క్లాత్, పాలిథిన్ షీట్లు ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు. కేంద్రల దగ్గర ఎవరినీ అనుమతించవద్దని, సెల్‌ఫోన్లు వాడవద్దని, ఆయా ప్రాంతాల్లో ఫొటోలు తీయరాదని హెచ్చరించారు.

## పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో అవగాహన పెంచుకోండి

### ఎలక్షన్ కమిషన్ ఐటి డైరక్టర్ వి.ఎన్.శుక్లా



విజయనగరం: ఈనెల 23వ తేదీన నిర్వహించనున్న పార్లమెంటు, అసంబ్లీ నియోజక వర్గాల ఓట్లు లెక్కింపులో భాగంగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించే విదానంపై పూర్తి అవగాహన కల్పించుకోవాలని ఎలక్షన్ కమిషన్ ఐటి డైరెక్టర్ వి.ఎన్.శుక్లా అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీ నుంచి వివిధ జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోస్టల్‌బ్యాలెట్ వచ్చిన కవర్లను, అందులో డిక్లరేషన్, బ్యాలెట్, క్యూ.ఆర్.కోడ్‌ను విధిగా స్కాన్ చేయాలని సూచించారు. అన్ని పోస్టల్ బ్యాలెట్లు స్కానింగ్ పూర్తి అయిన తర్వాత వాటిని వంద చొప్పున కట్టలుగా కట్టి తరువాత మాత్రమే ఓట్లు లెక్కింపు చేపట్టాలని తెలిపారు. డూప్లికేట్ సీరియల్ నెంబరు వచ్చినట్టు అయితే వాటిని తిరస్కరించాలని లెక్కింపులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్‌ఓలు పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, మరియు కలెక్టర్ హరిజవహర్‌లాల్, జాయింట్ కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, పార్వతీపురం సబ్ కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్ని నియోజకవర్గాల ఆర్.ఓలు, సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యత.... పచ్చదనం, పరిశుభ్రత

### మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ



విజయనగరం : ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతీఒక్కరూ పచ్చదనం, పరిశుభ్రతను బాధ్యతగా అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. శుక్రవారం ఆయన జొన్నగుడ్డి, స్టేడియం కాలనీ, లంకవీధి, ఎం.ఎస్.ఎన్.కాలనీ, కృష్ణరాజపురం, పి.ఎస్.ఆర్. కాలనీ తదితర ప్రాంతాల్లో శానిటేషన్ పనులను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లమీద గేదెలను, ఆవులను కట్టవద్దని ప్రజలకు సూచించారు. తద్వారా అపారిశుద్ధ్యం, ట్రాపిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఇష్టా రాజ్యంగా రోడ్లపై పశువులను కడితే జరీమానా విధిస్తామని హెచ్చరించారు. అలాగే ఖాళీ స్థలాల యజమానులు స్థలాల చుట్టూ ప్రహారీగోడలు నిర్మించుకోవాలని సూచించారు. ఖాళీస్థలాల్లో చెత్తాచెదారాలు, వర్షపునీరు నిల్వ ఉండడంతో ప్రజలకు ఆరోగ్యకరమైన సమ స్యలు తలెత్తుతున్నా యన్నారు. ఖాళీ స్థలాల్లో ప్రహారీలు నిర్మించి, మొక్కలు నాటాలని సూచించారు. అలాగే ఎవరైనా ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారాలు వేస్తే జరీమానా విధిస్తామని హెచ్చరించారు. తడి, పొడిచెత్తలను వేరుచేసి పురపాలక వాహనాలకు అందజేయాలని సూచించారు.

ప్రతీఒక్కరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండేందుకు తమ వంతు బాధ్యతగా స్వచ్ఛమైన, పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటుకు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## విలువిద్యతో ఏకాగ్రత సాధ్యం

### - లెఫ్టనెంట్ కమాండర్ అమిత్



విజయనగరం: విలువిద్యతో ఏకాగ్రత సాధ్యమౌతుందని కోరుకొండ సైనిక్‌స్కూల్ పరిపాలాధికారి లెఫ్టనెంట్ కమాండర్ అమిత్ అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో రామనారాయణం ఆర్చెరీ అకాడమీ మరియు జిల్లా క్రీడల శాఖ సంయుక్తంగా ఏర్పాటుచేసిన వేసవి శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ నెలరోజులపాటు జరిగే ఈ శిక్షణా శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి శిక్షణ ముగిసిన తరువాత కూడా మరో నెల రోజులపాటు కూడా రామనారాయణం ఆర్చెరీ అకాడమీ వారి విలువిద్యశిక్షణ కొనసాగుతుందని అన్నారు. ప్రతీ రోజూ ఉదయం 5 గంటల నిమిషాల నుండి 7 గంటల 30 నిమిషాల వరకు, సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల 30 నిమిషాల వరకు శిక్షణ ఉంటుందని అన్నారు. 5 సం॥ ల వయసు, అంతకంటే ఎక్కువ వయసు గల బాలబాలికలు ఈ శిక్షణా శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ డాక్టర్ భువనగిరి శ్రీకృష్ణవేణి, జిల్లా క్రీడలశాఖ అధికారి డి.మేరియా జోజి, విలువిద్యశిక్షణకులు గాంధీ, రామనారాయణం సిఇఓ టి.ఎల్.ఎన్. మూర్తి, పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, శ్రీనివాస రాజు, ఎం.వి.రమణ, రామరాజు తది తరులు పాల్గొన్నారు.

### ఈనెల 6 నుంచి

## ఉచిత నృత్య, గాన శిక్షణ

విజయనగరం: స్థానిక సత్య విద్యా సంస్థల సహకారంతో లిఫ్టింగ్ హ్యాండ్ సేవా సంస్థ ఈ నలె 6వ తదేఈ నుండి జూన్ 6వ తేదీ వరకు నిష్టాతులైన గురువులతో నృత్యం, గాత్రం, చిత్రలేఖనం కూచిపూడి తదితర కళల్లో ఉచిత శిక్షణ ఇస్తుందని సంస్థ తెలిపింది. సత్యడిగ్రీ కళాశాల, ,అలాగే పి.జి.కళాశాల్లో ఈ శిక్షణ జరుగుతుందని ఆసక్తిగల విద్యార్ధులు 89856 93899 నెంబరుకు సంప్రదించవచ్చని తెలిపారు. గత నాలుగేళ్ళుగా సంస్థ ఈ కార్యక్రమం చేపడుతున్నాదని పేర్కొన్నారు.

## ఈనెల 9 నుంచి ఉభయ భాషా శిక్షణ

విజయనగరం: స్థానిక ప్రభుత్వ సంస్కృత కళాశాల్లో ఉభయ భాషా శిక్షణ ఈ నెల 9వ తేదీ నుంచిప్రారంభిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వప్నహైందవి తెలిపారు. భాషాభిమానం కల ఎవరైన ఈ ఉచిత శిక్షణ తీసుకోవచ్చని పేర్కొన్నారు. తమ పేర్లను కళాశాల పనివేళల్లో నమోదు చేసుకోవాలని కోరారు.

## శ్రీక్షేత్రమ్‌లో ధనలక్ష్మీకి ప్రత్యేక పూజలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువై యున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామిదేవాలయంలో శుక్రవారం ఉదయం ధనలక్ష్మీకి ప్రత్యేక పూజలు గావించారు. దేవాలయం అర్చకులుచామర్తి నరసింహాచార్యులు(రమేష్ ఆచార్యుల) ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ ధనలక్ష్మీకి స్నపనము, పంచామృత అభిషేకాలు, అర్చన గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ, ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఫొనితో... అపారనష్టం

విజయనగరం: గత రెండురోజులుగా నగరాన్ని వణికించిన ఫొని తుఫాన్ మత్స్యకారగ్రామాలను భయభ్రాంతులను చేయగా..జిల్లా అనేక పంటలపై ప్రభావాన్ని చూపింది. అయితే ఇంకా నష్టాన్ని అంచనావేసే పనిలో అధికారులు నిమగ్నమైయున్నారు. కాగా... పట్టణంలో విద్యుత్ ఆటంకంతో పనులు..పరిశ్రమలు..దుకానాలు మూతపడగా...గురువారం అర్ధరాత్రి కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఇచ్చారు. ఈ క్రమంలో ఒకేసారి హైఓల్టేజ్ రావడంతో జనరేటర్లు...ఇన్వేటర్లు..ఫానులు..బల్బుర్ టపటపా కాలిబూడిద అయ్యాయి. చాలా ఇళ్ళల్లో అర్ధరాత్రి పొగలు రావడంతో ప్రజలు భయభ్రాంతు లయ్యారు. సాయి డిపార్ట్‌మెంట్ స్టోర్స్(బాబామెట్ట ) పూర్తిగా దగ్ధమైంది. కేవలం అధికక ఓలేంటజ్‌తో ఈ పరిణామం రావడంతో అంతవరకు చీకట్లో ఉన్న ప్రజలకు ఏం జరిగిందో అర్ధకాక పొగలు బయటకు పరుగుతు తీశారు. కొన్నిచోట్ల చెట్లు విరిగి నేలకు ఒరడడంతో ఉదయం వరకు పరిస్థితి తెలియలేదు. ఒక్కసారి గాలి సాయంత్రం విరుచుపడటంతో పెద్ద ప్రమాదం సంభవిస్తుందని గ్రహించిన ప్రజలు ఎక్కడివారు అక్కడే నిలిచి పోయారు. అయితే రాత్రి వర్షం పడినప్పటికి గాలి పెద్దగా లేకపోవటం విద్యుత్ సరఫర చేశారు. కానీ, అధిక ఓల్టేజ్ మమ్మల్ని ముంచిందని పలువురు వాపోతున్నారు.

### వైభవంగా

## శ్రీసీతారామ కళ్యాణం



విజయనగరం: స్థానిక శంకర మఠంలో లోకకళ్యాణార్థం గురువారం రాత్రి ఒకవైపు హోరున వర్షం కురుస్తుంటే శ్రీసీతా రామ కళ్యాణం ఘనంగా జరిగింది. వేదపండితులు బ్రహ్మశ్రీ ఉలిమిరి సోమయాజులు శర్మ, సీతారామ శర్మ పలువురు దంపతు లచే గణపతి పూజ, దీక్షాధారణ, కళ్యాణం, నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుండి అనేక మంది భక్తులు, సాహితీ వేత్తలు విచ్చేసి శ్రీస్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వైర్‌లెస్ సెట్లపై నిర్లక్ష్యంగా వ్యవహరించలేదు

### మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ



విజయనగరం : ఫొని తుఫాన్ నేపధ్యంలో పురపాలక సిబ్బందికి అందించిన వైర్‌లెస్ సెట్ల పట్ల నిర్లక్ష్యంగా ఎవరూ వ్యవవారించలేదని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. వైర్‌లెస్ సెట్లపై నిర్లక్ష్యం అని ఓ పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా అవాస్తవం అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పురపాలక సంఘం మొదటిసారిగా వైర్‌లెస్ సెట్లను తెప్పించిందన్నారు. వాటిని సిబ్బంది ఛార్జింగ్ పెట్టడం జరిగిందన్నారు. ఛార్జింగ్ పెట్టి టేబుల్‌పైన ఉంచిన వైర్‌లెస్ సెట్‌లకు ఫొటోలు తీసి నిర్లక్ష్యమని కథనం రాయడం బాధాకరమన్నారు. 24 గంటలు సీసీటీవీల పర్యవేక్షణలో ఉండే విజయనగరం పురపాలక సంఘం కార్యాలయంలో టేబుల్‌పై వైర్‌లెస్ సెట్లు పెట్టడం నిర్లక్ష్యం ఎలా అవుతుందని ప్రశ్నించారు. వార్తలు రాసేముందు సంబంధిత వ్యక్తుల వివరణ తీసుకోవాలని కోరారు. ఇష్టారాజ్యంగా కథనాలు రాస్తూ సత్యదూరమైన ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. వైర్‌లెస్ సెట్లు వినియోగం, భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం వహించలేదని స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

### ఫోని బాధితులకు వైకాపా అండ

ఫొని ప్రభావాన్ని అడిగి తెలుసుకున్న వైఎస్ జగన్... తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాగా తుపాను తీరం దాటినప్పటికీ శ్రీకాకుళం జిల్లా భారీ వర్షాలతో పాటు, ఈదురు గాలులు వీస్తున్నాయి. మరోవైపు జిల్లా కలెక్టర్ కూడా పరిస్థితిని ఎప్పటికప్పుడూ సమీక్షిస్తున్నారు. ఇక టెక్కలిలో తుపాను ధాటికి అన్నా క్యాంటీన్ షెల్టర్ గాలికి ఎగిరిపోయింది. దీనితో కరెంటు వైర్లు తెగిపడ్డాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి.

### భయపడకండి.. మేమున్నాం..

ఉన్నాయి. తుపాను బాధిత ప్రజలందరూ కోలుకునే వరకూ మీతోడుగా ఉంటామని నేను హామీ ఇస్తున్నాను అని తెలిపారు.

ఫొని ధాటికి ముగ్గురు మృతి చెందినట్లు ఒడిశా అధికారులు వెల్లడించారు. అక్కడ గంటకు 200కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం సమయానికి ఒడిశాలోని పూరి వద్ద ఫొని తీరం దాటింది.

### ఫోని ప్రభావమెంతంటే..

ఉండవల్లిలోని ప్రజావేదికలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. శుక్రవారం ఉదయం ఫొని పూరీ వద్ద తీరం దాటడంతో రాష్ట్రంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులను వేగవంతం చేసిందన్నారు. ఈ తుపాను ప్రభావం మొత్తం 14 మండలాలపై తీవ్రంగా ఉందని సీఎం వెల్లడించారు. మొత్తం 733 గ్రామాలు ప్రభావితమయ్యాయని, 408 గ్రామాలను పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని, మిగతా గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రాథమికంగా నష్టం అంచనా సుమారు రూ.10 కోట్లుగా ఉన్నట్టు చెప్పారు. ఈ తుపాను నేపథ్యంలో కమ్యూనికేషన్‌ను ఎంతో సమర్థంగా వాడుకున్నట్టు చెప్పారు. మొత్తం 783 హెక్టార్ల మేర హార్టికల్చర్ పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. రోడ్లు పునరుద్ధరణ పనులు చేపట్టామని, మొత్తం 232 పునరావాస కేంద్రాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్టు సీఎం తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పంట నష్టంపై వివరాలు సేకరిస్తున్నట్టు వెల్లడించారు. ఇప్పటివరకు 182 సెల్‌ఫోన్ టవర్లను పునరుద్ధరించామన్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలోని కవిటి, మందస, ఇచ్ఛాపురం మండలాల్లో అధిక వేగంతో ఈదురుగాలులతో వర్షం కురిసిందన్నారు. గతంలో తిత్లీ తుపాను సైతం ఇక్కడే ఎక్కువ ప్రభావం చూపించిందని గుర్తుచేశారు. ఇచ్ఛాపురంలో ఒక్కరోజే 20సెం.మీల వర్షపాతం నమోదైనట్టు చంద్రబాబు చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి తుపాను సమాచార పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.

శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలపై ఈ తుపాను ప్రభావం ఉంటుందని ముందే అధికారులు అంచనా వేయడంతో మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకున్నామన్నారు. 27న బంగళాఖాతంలో తుపాను ఏర్పడటం, 29న అది ఫొనిగా మారుతుందని అంచనా వేసినప్పటి నుంచే ఆర్టీజీఎస్ పని ప్రారంభించిందన్నారు. తుపాను కదలికలపై ట్రాకింగ్ పెట్టడం వల్ల ఏ దిశలో, ఎంత వేగంగా పయనిస్తుందో, ఎంత నష్టం వాటిల్లుతుందో అధికారులు అంచనా వేస్తూ వచ్చారని చెప్పారు. దీంతో ఆయా జిల్లా యంత్రాంగాలను అప్రమత్తం చేశామని సీఎం తెలిపారు. పూరీ వద్ద తీరం దాటుతుందని కచ్చితంగా ఆర్టీజీఎస్ అంచనా వేసిందన్నారు. బాధితులకు ఆహారం పంపిణీలో గతంలో కంటే భిన్నంగా మిడ్‌డే మీల్ స్కీమ్ కింద అక్కడి నుంచే భోజనం అందించగలిగామన్నారు. ఈసారి 1,14,504 మందికి ఆహారం పంపిణీ చేసినట్టు చెప్పారు. ఆయా ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు భోజనం అందుబాటులో ఉంచనున్నట్టు వెల్లడించారు.

### మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు తక్షణ పరిహారం చెల్లించాలి

నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ ఓ గుండెకాయ లాంటిదని సీఎం అభిప్రాయపడ్డారు. భూ నిర్వాసితుల విషయంలో ప్రభుత్వం సానుభూతితో ఉందని, ఉపాధి, పునరావసం విషయంలో దేశానికే ఆదర్శంగా ఉండే ప్యాకేజీని ఇస్తామని భరోసా ఇచ్చారు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు రూ.800 కోట్లతో పరిహారం, పునరావాస కార్యక్రమాలు చేపట్టనున్నట్టు సీఎం వివరించారు.

### ఏపీపీఎస్సీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించండి

ఆనందపురం (9), భీమిలి (8), గాజువాక (17), గోపాలపట్నం(11), మహరాణి పేట(11), ములగాడ (1), పరవాడ(3), పెదగంట్యాడ(1), పెందుర్తి (6), విశాఖపట్నం రూరల్(10), విశాఖపట్నం అర్బన్(23) కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

5 వ తేది ఆదివారం ఉదయం 10-00 గంటలనుండి మధ్యాహ్నం 12-30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్ధులు ఆయా పరీక్షా కేంద్రాలకు గంట ముందుగా అనగా ఉదయం 9-00 గంటలకు హాజరుకావలసి వుంటుందన్నారు. పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను పగడ్బందీగా నిర్వహించాలని అన్ని కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు ఏర్పాటు చేయాలని టాయిలెట్లు, నిరంతర నీటి సౌకర్యం , పరీక్ష ముగిసే వరకు నిరంతర విద్యుత్తును అందించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలకు ఆర్టిసి బస్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో మొబైల్ హెల్త్ టీమ్ ఒఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్సా మందులను అందుబాటులో వుంచాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్లు పరీక్షల పర్యవేక్షణ చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో 144వ సెక్షన్ విధిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయాలన్నారు.

సమాచారం కొరకు కలక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటుచేయడం జరిగిందని, శ్రీఆర్ గున్నయ్య, డిఆర్ఓ సెల్ 98499-03820, 0891-2564426, శ్రీ పివి రత్నం సూపరింటెండెంట్ డి. సెక్షన్ సెల్ 98499-1370 , 0891-2564426 లకు పోన్ చేసి వివరములు తెలుసుకొనవచ్చునన్నారు.

ఈ సమావేశంలో కలక్టర్ కార్యాలయ డి. సెక్షన్ సూపరింటెండెంట్ రత్నం, జివియంసి, ట్రాన్స్‌కో , విద్యా, వైద్యఆరోగ్య, ఆర్టీసీ, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు.. విచారణకు సుప్రీం ఓకే

21 పార్టీలు కలిసి సుప్రీంను ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు ప్రతి నియోజకవర్గంలో ఐదు వీవీప్యాట్ స్లిప్పులను ఈవీఎంలతో సరిపోల్చాలని తీర్పునిచ్చింది. వీవీప్యాట్లలో 50% స్లిప్పులు లెక్కించడం వల్ల సమయం, సిబ్బంది ఎక్కువ అవసరమవుతారని, దీనివల్ల ఫలితాలు ఆలస్యమయ్యే అవకాశం ఉందని కేంద్ర ఎన్నికల సంఘం సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడంతో ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రతిపక్షాలకు ఊరట కలిగించేలా 5 వీవీప్యాట్‌లను లెక్కించాలని నిర్ణయించినప్పటికీ గతనెలలో ప్రతిపక్షాలు దీనిపై రివ్యూ పిటిషన్ వేశాయి.

## పరీక్షల విభాగాన్ని పరిశీలించిన వీసీ నాగేశ్వర రావు

### - వివిధ విభాగాల పరిశీలన - సిబ్బందికి పలు సూచనలు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : పరీక్షల విభాగాన్ని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు శుక్రవారం సాయంత్రం సందర్శించారు. పరీక్షల విభాగంలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది విధులను గమనించారు. సర్టిఫీకేట్ల జారీ, ముద్రణ, తయారీ తదితర విభాగాలు ఆయన పరివీలించారు. పరీక్షల విబాగంలో అవలంభిస్తున్న నూతన సాంకేతిక విధానాలను గమనించారు. సిబ్బంది హాజరును పరిశీలించారు. సిబ్బంది నిత్యం తమ హాజరు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.వెంకట రావు, వి.మధుసూధన్, పరీక్షల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకోవాలి



వన్‌టౌన్‌: రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు మనోవికాస శిక్షణా శిబిరం ప్రారంభించినట్లు పీఆర్‌ఓ ఎం.వి రాజశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్రీలాన్సర్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ఎన్.ఎల్.భగవాన్ హాజరయి జ్యోతిని వెలిగించి మనోవికాస శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ శిక్షణా శిబిరాల ద్వారా విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకోవాలన్నారు. శిక్షణా శిబిరాలలో ప్రతి అంశంపై చక్కని అవగాహన పెంచుకొని ఉన్నతమైన విద్యార్థులుగా వెలుగొందాలన్నారు. సంస్థ అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు భక్తిని, సంస్కారాన్ని అలవరుచుకోవాలని సూచించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి పి.జగన్మోహన్‌రావు శ్రీ గీతా ప్రచార సమితి చేపడుతున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, శిక్షణా శిబిరం చైర్ పర్సన్ డి.కనకవల్లి, సంస్థ కార్యదర్శి ఎం.వనజాదేవి, కోశాధికారి జి.వి.ఆర్.ప్రసాద్, శ్రీ గీతా ప్రచార సమితి సభ్యులు, సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేడు దర్శకరత్న దాసరి జయంతి వేడుకలు




డాబాగార్డెన్స్: తెలుగు సినీ జగత్తులో మహోన్నత శిఖరాలకు ఎదిగిన దర్శకరత్న దాసరి నారాయణరావు 72 వ జయంతి వేడుకలను ఉత్తరాంధ్ర సినీ డైరెక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని అసోసియేషన్ ప్రెసిడెంట్ , కార్యదర్శి యాద్ కుమార్ , వినయ్ ప్రకాష్ తెలిపారు.శుక్రవారం డాబా గార్డెన్ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్వహణ మాట్లాడుతూ శనివారం సాయంత్రం 5 గంటల నుంచి మద్దిలపాలెం కళాభారతిలో జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు .ఈ వేడుకలకు ముఖ్య అతిథులు తెలుగు సినీ పరిశ్రమ నుండి ప్రేమికుడు హీరోలు హీరోయిన్స్ ఆర్టిస్టులు హాజరవుతారని అన్నారు .ఈ సమావేశంలో దర్శకులు రాకేశ్ రెడ్డి , రమేష్ పోతిన , లొలుగురాజశేఖర్ ,శివశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారుల చేతుల్లో ప్రభుత్వ భూమి



నాతవరం: చెర్లోపాలెం గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతతోందని గ్రామానికి చెందిన పలువురు పేర్కొన్నారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో అభివృద్ధి చేసిన చెరువులను చెర్లోపాలెంకు చెందిన కొంత మంది చెరువులను ఆక్రమిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా మండల ఎంపిడిఒ, తహశీల్దార్, పోలీసులు దీనిపై దృష్టిసారించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడవలసిందిగా వారు కోరుతున్నారు.

# ఇంటర్‌లో చెన్నా ప్రమోదినికు ప్రథమ స్థానం



డాబాగార్డెన్స్: ఎంవిపి లోని ఏ.ఎస్. రాజ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో అధిక శాతం మార్కులు, గ్రేడ్‌లు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, కళాశాల సెక్రటరీ డాక్టర్ ఎస్వి. హెచ్. రాజేంద్ర, కరస్పాండెంట్ విజయ రాజేంద్ర, కళాశాల ప్రిన్సిపల్ జీ. వి నారాయణరావు తదితరులు పుష్పగుచ్ఛాలతో విద్యార్థులను అభినందించారు. కళాశాల లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిలో చిన్న వాల్తేర్ రెల్లి వీధికి చెందిన చెన్నా ప్రమోదిని సి ఈ సి ఇంగ్లీష్ మీడియంలో 9.60 గ్రేడ్స్ సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలచిందని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ప్రీతి ఎంఈసి, భానుప్రియ ఎంపీసీ, సునీత సిఈసి, యామిని ఎం ఈ సి, బేగం ఎంపీసీ మొదలగువారు ఉన్నారు . కళాశాల అధికారులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మును ముందు ఇంకా చక్కటి ప్రతిభ కనబరచి కాలేజీ పేరు ప్రతిష్టలు పెంచే విధంగా చదవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా పైకి ఎదగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# గీతం ఎన్‌సిసి అధికారిణికి కెప్టెన్ ర్యాంకు

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎన్.సి.సి బాలికా విభాగం అధికారిణి లెఫ్టినెంట్ డాక్టర్ వి.పరిమళ వేణు కెప్టిన్ ర్యాంకు అందుకున్నారు. గీతం లో ఎన్‌సిసి బాలికా విభాగానికి గత పది సంవత్సరాలుగా అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్‌గా డాక్టర్ వి.పరిమళ వేణు సేవలు అందిస్తున్నారు.ఎన్‌సిసిలో అత్యుత్తమ సేవలకు గాను 2011, 2013 సంవంత్సరాలలో ఉత్తమ ఎన్‌సిసి అధికారిగా అవార్డులు అందుకున్నారు.డాక్టర్ పరమళవేణు శిక్షణలో ఇంజనీరింగ్ విద్యార్థినులు ఎన్‌సిసిలో రాణించి బంగారు పతకాలను అందుకున్నారు. డాక్టర్ పరమళవేణుకు ఎన్‌సిసి కెప్టిన్ హెూదా లభించడం పట్ల గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ తదితరలు అభినంధించారు.

# గిట్టుబాటు లేని పాల ధరలు

గొలుగొండ: పశుగ్రాసం, కొరత, దాణా ధరలు విపరీతంగా పెరిగిన తరుణంలో పాడి పశువులు పెంపకం కష్టంగా ఉందని జిల్లా పాడి రైతుల సంక్షేమం సంఘం అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ అన్నారు. ఇక్కడ రైతు సంఘం సభ్యులతో సమావేశమై మాట్లాడారు. ప్రస్తుతం లీటరు పాలకు రైతుకు అందే సరాసరి ధర కేవలం రూ.37కు మించకపోవడం దారుణమన్నారు. ఈ నేపథ్యంలో 5.0 వెన్న శాతానికి రూ.35చొప్పున, 10.0 వెన్నశాతం ఉంటే రూ.70 చొప్పున లీటరుకు చెల్లించాలని డిమాండ్ చేశారు. 3.0 వెన్న శాతం ఉన్న పాలకు డెయిరీ సంస్థలు వినియోగదారుని నుంచి లీటరుకు రూ.46 వసూలు చేస్తున్నాయి. ఎటువంటి వెన్నలేని మజ్జిగ రూ.35కు అమ్ముతున్నారు. అటువంటిది నానా అగచాట్లు పడుతున్న పాడి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు.

# శరవేగంగా బోర్ల మరమ్మతులు

## ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు దృష్టి

రావికమతం: వేసవి దృష్ట్యా భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు మరమ్మత్తు, ప్రెస్సింగ్‌లపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు దృష్టి పెట్టారు. గ్రామాల్లో రెండు నెలలుగా తాగునీటి ఎద్దడి నెలకొన్నప్పటికీ బోర్లు మరమ్మతులకు అవసరమైన నిధులు లేక వాటిని బాగు చేయడానికి వీలు పడలేదు.

ఈ నేపథ్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో 30 బోర్లు ప్రెస్సింగ్ చేసేందుకు అవసరమైన నిధులు రూ.2.10లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో ఒక్కొక్క బోరుకి రూ.7వేల చొప్పున వెచ్చించి ప్రెస్సింగ్ చేసి నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నారు.

# నర్సీపట్నం డిపోకు ఆల్ట్రా తెలుగు వెలుగు సర్వీసులు

నర్సీపట్నం: నర్సీపట్నం ఆర్టీసి డిపోకు కొత్తగా అల్ట్రా తెలుగు వెలుగు బస్సులు వచ్చాయని నర్సీపట్నం డిపో మేనేజర్ సిహెచ్.సూర్యపవన్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం విశాఖ మార్గంలో వీటిని తిప్పనున్నామన్నారు. మొత్తం 10 బస్సుల వరు రావచ్చునని తెలిపారు. ఇందులో నర్సీపట్నం నుంచి విశాఖకు వీటి టిక్కెట్ ధర రూ.70 చొప్పన నిర్ణయించామన్నారు. పాసింజర్ బస్ కంటే అదనంగా రూ10 మాత్రమే దీనికి వసూలు చేస్తున్నామన్నారు. సాధారణ,మధ్య తరగతి ప్రయాణికులకు ఇవి ఎంతో సౌకర్యంగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

# కుస్తీ శిక్షణ శిబిరం ప్రారంభం

కొయ్యూరు: విద్యార్థులు కుస్తీ పోటీల్లో నైపుణ్యం సాధించేందుకు వేసవి ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు క్రీడా సమన్వయకర్త సింహాచలం చెప్పారు. స్థానిక పిఎహెచ్ పాఠశాలలోని కుస్తీ శిక్షణ కేంద్రంలో ఈ తరగతులను ప్రారంభించారు. ఈ నెల 30 వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. 25 మంది బాలికలు, 25 మంది బాలురకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వీరందరికి ఉచితంగా భోజనం, వసతి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏటిడబ్ల్యూఒ శ్రీనివాస్, హెచ్‌ఎం దేవేశ్వరరావు, కోచ్ నూకరాజు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయాల్లో దొంగతనాలు

నర్సీపట్నం: నర్సీపట్నం మండలంలో దుగ్గాడ, యరకన్నపాలెం గ్రామాల్లో దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. ఆలయాల్లో హుండీలను పగులకొట్టి అందులో ఉన్న నగదును పట్టుకుపోయారు. దీనిపై నర్సీపట్నం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్ల వెడల్పు కోరుతూ కమిషనర్‌కు ఫిర్యాదు



నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీ 20వ వార్డు శారదానగర్ 3వ లైను, సత్యసాయిబాబా మందిరం లైనులో సత్యసాయిబాబా మందిరం ఆర్చి నుండి ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఇంటి వరకు నిర్దిష్టమైన కొలతలతో సిమెంట్ రోడ్డు నిర్మించడం వల్ల వెడల్పు తక్కువై సిమెంట్ కాలువ గోడకు, సిమెంట్ రోడ్డుకు మధ్య ఖాళీ పూడ్చకపోవడం వల్ల గోతులుగా మారి ప్రమాదకరంగా మారిందని నర్సీపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాకలపాటి అరవింద్‌కుమార్ రాజు అన్నారు. శుక్రవారం ఆయన నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబును కలిసి ఈ సమస్యపై వినతిపత్రం అందజేశారు. అనంతరం అరవింద్‌కుమార్‌రాజు మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు, ఇతర వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణించేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక కారు వస్తే ఎదురుగా మరొక ఏ ఇతర వాహనం రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ఆ లైను వాసులు తరచూ తీవ్ర ఇబ్బందులకు, అసౌకర్యాలకు ఎదుర్కొంటున్నారన్నారు. ఎవరైనా వాహనం పట్టు తప్పి సదరు ఖాళీ భాగంలో పడిపోతే ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కావున తక్షణమే స్పందించి కాలువకు గల ఖాళీ ప్రదేశంను మట్టితో కప్పించి ప్రజలకు ప్రమాదాల బారి నుండి రక్షించాలని ఆయన కోరారు.

# సెల్ ఫోటోగ్రాఫీపై ఉచిత శిక్షణ

యలమంచిలి రూరల్: వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సెల్ ఫొటోగ్రఫీ, యోగా, లాంగ్ జంప్, హైజంప్ వంటి వాటిపై ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని స్థానిక తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధి నగిరెడ్డి సత్యనారాయణ చెప్పారు. ప్రతీ రోజూ సాయంత్రం నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమాలను ఆసక్తి ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చెరకు తోటల పరిరక్షణకు చర్యలు

రోలుగుంట: పాణి తుపాన్ నేపథ్యంలో వర్షపు నీటి నుంచి చెరకు తోటలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని మండల వ్యవసాయాధికారి పి.విజేత సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షాలకు చెరకు తోటల్లో అధికంగా నీరు నిల్వ ఉండిపోతే తక్షణమే ఆ నీటిని తొలగించి ఆ తర్వాత ఎకరానికి 50 కేజీల యూరియా వేసుకోవాలని ఆమె సూచించారు.

# కబ్జాకోరల్లో కొండలు..

- దర్జాగా తప్పుకుంటున్న వైనం
- దిగమింగుతున్న రెవెన్యూ దళారులు..
- అందినకాడికి దోచుకుంటున్న వైనం..
- కోటి కన్నులతో కొమ్ముకాస్తున్న ఆర్‌ఐ..?
- నిర్మాణదారులతో కుమ్మక్కు..
- భూముల పరిరక్షణలో విఫలం..
- కేసుల నమోదు చేయకుండా అలసత్వం..



గాజువాక: ప్రభుత్వ సొత్తయిన కొండలకు శఠగోపం పెట్టేస్తున్న ఘనులను నియంత్రించడంలో గాజువాక రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తున్నారు.పచ్చని కొండలను సైతం పిండి చేస్తోన్న కబ్జాకోరులపై ప్రేమను ఒలకబోస్తూ కొండల కైంకర్యంలో పరోక్షంగా బాగస్వాములవుతున్నారు. అడుగడుగునా లక్షలాది రూపాయల విలువైన కొండలు కబ్జాకోరుల పాలవుతున్నా ఆవైపు కన్నెత్తి చూడకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ భూములను మింగేస్తున్న భకాసురుల భరతం పట్టాల్సిన అధికారులే భజనపరులుగా మారి వంతపాడటంతో కబ్జాదారులు ఆడింది ఆటగా.. పాడింది పాటగా.. సాగుతోందనే చెప్పాలి.విశాఖ నగరానికి తలమానికంగా అన్నిరంగాలలో అభివృద్ధిపదంలో అడుగులు వేస్తూ కొండలతో పచ్చని చెట్లు పరచినట్లున్న గాజువాక వాతావరణం కొందరు రెవెన్యూ అధికారులు కక్కుర్తితో నానాటికి గతానికి భిన్నంగా మారుతుందనటానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది స్థానిక 64వ వార్డు కొత్తగాజువాక పెట్రోల్ బంకు ఎదురుగా జరుగుతున్న అనధికార కొండ త్రవ్వకం.గతంలో ఈ స్థలంలో ఓ భవనం ఉండగా దానిని పడగొట్టి అదేస్థానంలో నూతన భవనాన్ని నిర్మించేపనిలో స్థలయజమానులు ఉన్నారు.ఇక్కడి వరకు కద బాగానే ఉన్నా గతంలో భవనం ఉన్న స్థలానికి ఆనుకొని ఉన్న కొండను తవ్విమరీ భవన యజమాని స్థలాన్ని పెంచి నిర్మాణాన్ని చేపడుతున్నారు.అందుకు గాను భారీయంత్రాల సహాయంతో దర్జాగా కొండను పరదాలమాటున త్రవ్వి పడేసారు.అయితే ఈ తతంగమంతా గాజువాక నుంచి సిందియా వైపునకు వచ్చే ప్రధాన రహదారికి ఆనుకొని జరుగుతున్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారుల కళ్ళకు కనిపించకపోవటం గమనార్హం.. ఈ విషయంపై అందుబాటులో ఉన్న డిప్యూటీ తహసీల్దార్ లోడగల చేతన్ కుమార్‌ను వివరణ కోరి ఆయన సలహా మేరకు స్థానిక ఆర్‌ఐ కోటేశ్వరరావును వివరణకోరగా ఇప్పటికే ఆస్థలం వ్యవహారం చాలా పెద్దది అయిందని ఆ విషయంపై అసలు ఏమీ అడగవద్దని బాధ్యతారాహిత్యంగా బదులిచ్చారు. అంతటితో ఆగకుండా గతంలో పలుమార్లు సదరు స్థలయాజామానికి కొండను త్రవ్వవద్దంటూ హెచ్చరికలు జారిచేసినప్పటికి వారు తమ మాటను లెక్కచేయలేదని నిస్సిగ్గుగా సెలవిచ్చారు.సాధారణంగా ఇటువంటి ఘటనలలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిలో బోర్డులను ఏర్పాటు చేసి ఆ స్థలాన్ని పరిరక్షించాల్సి ఉన్నప్పటికీ ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఆర్‌ఐ కోటేశ్వరరావు ఆదిశగా చర్యలు ఎందుకని తీసుకోలేదో దొరవారికే తెలియాలి మరి..! అయితే అధికారుల హెచ్చరికలను లెక్కచేయకుండా నిర్మాణాన్ని కొనసాగించే భవన యజమానులపై చట్టపరంగా కేసులు నమోదు చేయాల్సి ఉన్నప్పటికీ గాజువాక రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేయటంలో ఎందుకు అలసత్వం వహించారో అర్థం కాని పరిస్థితి..విశ్వసనీయ సమాచారం ప్రకారం స్థానిక ఆర్‌ఐ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి కోటికళ్ళతో భవన యాజమానికి మద్ధతుగా నిలుస్తున్నారని తెలుస్తుంది.అందుకుగానూ ఆయనకు భారీగానే నజరానా ముట్టిందని సమాచారం.కబ్జాకు సంబంధించి వివరణ ఇవ్వాల్సిందిపోయి అవసరమయితే ఉన్నతాధికారులతో తాను మాట్లాడుకుంటానని నిర్భయంగా చెప్పటంతో ఆ వ్యక్తి అందరికీ వాటాలు పంచిపెట్టారా అన్న సరికొత్త అనుమానాలు రేకెత్తుతున్నాయి.

అయితే బాద్యతగా మెలుగుతూ ప్రభుత్వ సొత్తును పరిరక్షించాల్సిన అధికారులు అందినకాడికి దండుకొని కబ్జాదారులకు కొమ్ముకాయటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే క్రిందిస్థాయి ఉద్యోగుల పనితీరు వారు చేస్తున్న కాసుల కలెక్షన్లపై దృష్టిసారించే తీరిక సంబంధిత ఉన్నతాధికారులకు లేకపోవటంతో కొండలన్నీ కబ్జాదారులకు ఆవాసాలుగా మారుతున్నాయని చెప్పాలి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాదికారులు స్పందించి అనధికారికంగా కొండను త్రవ్వినవారితో పాటు వారికి మద్దతుగా నిలుస్తున్న రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే...!

# టీడీపీలో నీపై నమ్మకం సన్నగిల్లింది

హైదరాబాద్ : లోకల్ బాడీ ఎన్నికల నాటికి తెలుగుదేశం పార్టీ ఉండదనే భయాందోళనతో టీడీపీ నేతలు ఈవీఎంలపై నెపం నెడుతున్నారని వైఎస్సార్ సీపీ నేత గడికోట శ్రీకాంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీలో ముసలం మొదలైందని, ఒక గ్రూపు బైబై బాబు అంటున్నారని తెలిపారు. టీడీపీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై నమ్మకం సన్నగిల్లిందని అన్నారు. చంద్రబాబు రాజకీయాలకు అనర్హుడని విమర్శించారు. డీజీపీ ఠాకూర్‌పై వైఎస్సార్ సీపీ అనేక ఫిర్యాదులు చేసినా బదిలీ చేయలేదన్నారు. చంద్రబాబు వ్యవస్థలను దిగజార్చారని, ఎన్నికలకు ముందు ఈవీఎంలు వద్దని, టీడీపీ ఎందుకు చెప్పలేదంటూ మండిపడ్డారు. చంద్రబాబుకు వెన్నుపోటు రాజకీయాలు బాగా తెలుసునన్నారు. బాబు అధికారంలో ఉండి చెయ్యరాని పనులు చేశారని ఆరోపించారు. ఆయన విడుదల చేసిన ఆడియో.. గ్యాంబ్లింగ్ ప్రోత్సహించేలా ఉందన్నారు. సీఎం హోదాలో ఉండి సట్టా మార్కెట్, మట్కాలపై ఎలా మాట్లాడతారంటూ మండిపడ్డారు.

# విజయభాను సంపాదకీయం

## నిప్పుల కుంపటిగా ఉగ్రవాదం

పాకిస్థాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న జైష్-ఏ-మహమ్మద్ అధినేత మసూద్ అజహర్‌ను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అంతర్జాతీయ ఉగ్రవాదిగా గుర్తించడం భారత దేశానికి నైతిక విజయం. కానీ ఈ విజయం తమదేనంటూ వివిధ దేశాలు చెప్పుకుంటున్న తీరు వాస్తవ పరిస్థితిని విస్మరించేదిగా ఉన్నది. ఇది అమెరికా దౌత్య విజయమని, ఉగ్రవాదంపై అంతర్జాతీయ సమాజం సాధించిన గెలుపనీ, దక్షిణాసియాలో శాంతిస్థాపన దిశగా వేసిన ముందడుగు అనీ అమెరికా వ్యాఖ్యానించింది. ఎంతోకాలంగా తాము అవిశ్రాంతంగా దౌత్యమార్గంలో చేస్తున్న కృషి ఫలితమే ఈ విజయమనీ ఫ్రాన్స్ చెప్పుకున్నది. మండు వేసవిలో మంచు కురిసినట్టుగా బీజేపీ పాలకులకు కూడా ఇదొక వరంగా కనిపించింది. ఇదంతా తమ ఘనత అని చెప్పుకుంటున్నది. పనిలో పనిగా పాకిస్థాన్ కూడా ఇది తమ విజయమని తమ ప్రజలకు చెప్పుకుంటున్నది. ఇందులో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు, అందరూ చేస్తున్నదిదే గనుక! ఇంతకూ మసూద్‌పై ఉగ్రవాద ముద్ర వేయడం పదేండ్లుగా సాధ్యం కానిది ఇప్పుడే ఎందుకయింది? పాకిస్థాన్ వైఖరికి భిన్నంగా చైనా ఎందుకు అంగీకరించింది! మసూద్ అజహర్ సాగిస్తున్న ఉగ్రవాద కార్యకలాపాలకు అడ్డుకట్టవేయాలని భారత్ పదేండ్లుగా ఐరాసను కోరుతున్నది. మరి ఇంతకాలం ఈ దేశాలు ఎందుకింత ఆసక్తి చూపలేదు? అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ నిజంగా భారత్ కోసమే చైనాపై ఒత్తిడి తెచ్చాయా? ఈ దేశాలు గత 70 ఏండ్లలో భారత్ బాధ తమ బాధ అని ఏనాడైనా భావించలేదు. మసూద్ అజహర్‌ను ఉగ్రవాదిగా గుర్తించడంటూ భారత్ ప్రపంచ దేశాలను పదేండ్లుగా అభ్యర్థిస్తున్నది. జీవితమంతా ఉగ్రవాద కార్యకలాపాలు సాగించి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన ఈ ఉగ్రవాది ఇప్పుడు అనారోగ్యంతో మంచం పట్టినట్టు తెలుస్తున్నది. కానీ హటాత్తుగా పాశ్చాత్య దేశాలు భారత్ తరపున వకాల్తా పుచ్చుకున్నాయి. కానీ మంచం పట్టి ఉన్న మసూద్ అజహర్ కాదు ఇప్పుడు పెద్ద సమస్య. అనేకమంది మసూద్ అజహర్‌లు ఉన్నారు. ఉగ్రవాదం బతికే ఉన్నది, బుసలు కొడుతున్నది. పెద్ద దేశాలే ఉగ్రవాదానికి ఊపిరిపోసి శత్రుదేశాలపై దీనినొక యుద్ధతంత్రంగా వాడుతున్నాయి. ప్రపంచమంతా ఇజ్రాయెల్‌ను తప్పుబట్టినా అమెరికా అనేకసార్లు వీటో ప్రయోగించింది. మసూద్ విషయంలో చైనా అదేవిధంగా వ్యవహరించింది. ఈ పెద్ద దేశాలు మొహమాటానికి, ప్రపంచం గమనిస్తున్నదని సిగ్గుపడి నిర్ణయాలు తీసుకోవు. ఇప్పుడున్న పరిస్థితుల్లో చైనాపై భారత్ కోసం ఒత్తిడి తెచ్చే స్థాయిలో అమెరికా లేదు. అయినా మసూద్ వ్యవహారాన్ని ప్రధాన సమస్యగా ముందుకుతెచ్చి చైనాతో అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ తెరవెనుక సుదీర్ఘ మంతనాలు జరిపాయి. ఈ సమస్య ముందుకు వచ్చినప్పుడల్లా చైనా తమకు సమ్మతమేనని, కానీ చర్చించాలనంటున్నది. ఆ చర్చలు ఏమిటనేది ఏ పక్ష మూ చెప్పదు. ఈ తతంగమంతా గమనిస్తే తెలుస్తున్నదొక్కటే- ఉగ్రవాదం రెండువైపులా పదును ఉన్న కత్తి. మనకు అనుకూలంగా వాడుకోవచ్చు, ఇతర దేశాలను ఇరుకునపెట్టడానికీ ఉపయోగపడుతుంది. పైకి నీతులు చెబుతూనే రహ స్య చర్చల్లో వాణిజ్య లావాదేవీల్లో, బలబలాలో తేల్చుకుంటారు. అమెరికా కీలుబొమ్మ దేశాలే అనేక ఉగ్రవాదసంస్థలకు హంగులు, సొమ్ములు సమకూరుస్తాయి. మళ్ళా వాటితోనే అమెరికా పోరాటం సాగిస్తుంది. అమెరికా పురుడుపోసిన తాలిబన్లు ఇప్పుడు చైనాకు దగ్గరయ్యారు. అఫ్ఘాన్-పాక్ సరిహద్దులోని ఉగ్రవాద సంస్థలు తెహ్రి క్ ఇ తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) పేర విలీనమయ్యాయి. ఈ టీటీపీలో ఉన్నది మంచి ఉగ్రవాదులని, మిగతావారు చెడ్డ ఉగ్రవాదులని పాకిస్థాన్ వర్గీకరించింది. పశ్చిమాసియా, మధ్య ఆసియా నిప్పుల కుంపట్లుగా మారాయి. ఏ సంస్థ ఎవరికోసం పోరాడుతున్నదో బయటికి తెలువదు. ఒకరిపై ఒకరు ఒత్తిడి తెచ్చుకుంటూ తమ ప్రయోజనాలు నెరవేర్చుకోవడం సాధారణ మైంది. ఈ అంతర్జాతీయ చదరంగంలో భారత్ వంటి దేశాలు నలిగిపోతున్నాయి. ఇటువంటి నయవంచక విధానాలే రెండు ప్రపంచ యుద్ధాలకు దారితీశాయి. యూరప్ సమాజాలు పుట్టెడు దుఃఖాన్ని అనుభవించాయి. అందుకే సమిష్టి భద్రతలోనే తమ భద్రత సాధ్యమని నమ్మి అంతర్జాతీయ సూత్రాల ప్రాతిపదికన ఐరాసను ఏర్పాటుచేసుకున్నాయి. పంచశీల ఒప్పందాలతో శాంతియుత సహజీవనాన్ని కోరుకున్నాయి. ఇప్పుడు ఆ విధానాలను ఎవరి అవసరాల కోసం వారు ఉల్లంఘిస్తున్నారు. పక్కింటి వాడి ఇంటికి నిప్పు పెడుతున్నారు. ఇది నిప్పుతో చెలగాటమని, చివరికి తమ ఇల్లు కూడా తగులబడి పోతుందని గ్రహించడం లేదు. మసూద్ అజహర్‌ను ఉగ్రవాదిగా గుర్తించడం సూత్ర ప్రాయంగా మనం సాధించిన విజయమే. ఎవరిపై ఎవరు విజయం సాధించారో చెప్పుకోలేని గందరగోళం నెలకొని ఉన్నది.

## నాగబాబుపై కామెంట్స్‌ను ఖండిస్తున్నా

### మా అధ్యక్షుడు నరేష్



హైదరాబాద్: నటుడు నాగబాబుపై నటుడు శివాజీ రాజా చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తున్నానని మా అధ్యక్షుడు నరేష్ పేర్కొన్నారు. ఇటీవల శివాజీ రాజా మీడియా ముందు నాగబాబుపై ఘాటు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని ఉద్దేశిస్తూ నరేష్, మా జనరల్ సెక్రటరీ జీవిత తాజాగా మాట్లాడారు. మా అభివృద్ధి కోసం నన్ను అధ్యక్షుడిగా, జీవితను జనరల్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. ఓ మంచి ఆరోగ్యకరమైన వాతావరణంలో రెండేళ్లు పనిచేయాలని మేం అనుకున్నాం. మేం చెప్పిన వాటిలో కొన్ని పనులు కూడా చేశాం. పింఛన్‌ను కూడా రూ.5 వేల నుంచి రూ.6 వేలు చేశాం. చాలా తొందరగా పనులు జరుగుతున్నాయి. అలాగే తెలంగాణ ప్రభుత్వం మద్దతు మాకు ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం వస్తే వాళ్ల సపోర్ట్ కూడా అడుగుతాం. మా అనేది ఓ కుటుంబం. ఏదైనా మనం కూర్చుని మాట్లాడుకోవాలి. అంతేకానీ మీడియా దగ్గరికి వెళ్లి మాట్లాడటం సరికాదు. అనవసర వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనుకుంటున్నాం.

ఇప్పుడు నేను ఓ సినీ నటుడిగా మాట్లాడుతున్నా.. మొన్న నాగబాబుపైన మిత్రుడు శివాజీ రాజా చేసిన వ్యాఖ్యలు నన్ను బాధించాయి. నాగబాబు, శివాజీ.. ఇద్దరూ మా మాజీ అధ్యక్షులు. వ్యక్తిగతంగా కామెంట్లు చేయొద్దు. నాగబాబు నడవలేకపోతున్నారు అనడం వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టడమే. నాగబాబు మా అధ్యక్షుడిగా 600 మందికి ఏమీ చేయలేకపోయారు.. ఇప్పుడు ఏం చేస్తారు అని శివాజీ అన్నారు. నాగబాబు కూడా అప్పట్లో అభివృద్ధి పనులు చేపట్టారు. మాకు సంబంధించిన విషయాలను పబ్లిక్‌లోకి తీసుకురావద్దని కోరుతున్నా. నాగబాబు కుటుంబం రూ.6 లక్షలు విరాళంగా ఇచ్చింది. ఆయన్ను విమర్శించడం, దూషించడం సరికాదు. ఎన్నికల సమయంలో నాగబాబు స్వయంగా వచ్చి మాకు మద్దతు ఇచ్చారు. మాను రక్షించుకుందాం.. ముందుకు పోదాం. ఇప్పటికైనా మనం అందరం కలిసి పనిచేద్దాం. నాగబాబుపై వచ్చిన కామెంట్లను నేను ఖండిస్తున్నా. ఇటువంటివి మళ్లీ జరగకుండా ఉంటే మంచిది అని నరేష్ అన్నారు.

అనంతరం జీవిత మాట్లాడుతూ.. నేను, రాజశేఖర్.. నరేష్ వ్యాఖ్యల్ని ఏకీభవిస్తున్నాం. ఓ మంచి వాతావరణంలో అందరికీ సహాయం చేద్దామని, మా కోసం పనిచేద్దామని మేం వచ్చాం. ఇక ఒకరి గురించి ఒకరం మాట్లాడటం వద్దని గతంలో అనుకున్నాం. గతాన్ని తవ్వుకుని శత్రుత్వాన్ని పెంచాలి అనుకోవడం సరికాదు. తప్పులు అందరూ చేస్తారు.. కానీ తర్వాత వాటిని సరిచేసుకుంటాం. ఎదుటివారి గురించి చెడు చెప్పడం ఆపేద్దాం. మాలో ఏం ఉన్నా.. మనలో మనం మాట్లాడుకుందాం, పరిష్కరించుకుందాం. ఇది చెప్పడానికే మీ ముందు వచ్చి మాట్లాడుతున్నాం అని ఆమె పేర్కొన్నారు.

## మీ ర్యాలీల ఖర్చులను వెల్లడించండి : రాజ్ థాకరేకు ఈసీ ఆదేశం

న్యూఢిల్లీ : మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన అధ్యక్షుడు రాజ్ థాకరేకి ఈసీ ఝులక్ ఇచ్చింది. ఎన్నికల సందర్భంగా థాకరే నిర్వహించిన ర్యాలీల ఖర్చులను వెల్లడించాలని ఈసీ ఆదేశించింది. ఎన్నికల్లో తమ పార్టీ నుంచి ఏ ఒక్క అభ్యర్థినీ బరిలోకి దింపక పోయినా థాకరే దాదాపు డజన్‌కు పైగా ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆయన ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పై విరుచుకుపడ్డారు. వీరికి ప్రజలెవ్వరూ ఓటు వేయవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల షెడ్యూల్‌ను సునీల్ అరోరా ప్రకటించిన వారం తర్వాత తమ పార్టీ తరపున ఎవరూ పోటీ చేయట్లేదని రాజ్ థాకరే ప్రకటించారు.

## సన్నీ లియోనీ వచ్చినా భాజపా ఓటమి ఖాయం

గురుదాస్‌పుర్: బాలీవుడ్ నటుడు సన్నీ దేవోల్‌ను పంజాబ్‌లోని గురుదాస్‌పుర్ నుంచి బరిలోకి దించడంపై భాజపా మీద కాంగ్రెస్ విమర్శలు చేసింది. భాజపా సన్నీ దేవోల్ లేక సన్నీ లియోనీ ఎవరిని బరిలోకి దించినా పంజాబ్‌లో కాంగ్రెస్ వేవ్‌ను అడ్డుకోవడం సాధ్యం కాదని హోశియాపుర్ కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ కుమార్ చబ్బేవాల్ స్పష్టం చేశారు. చబ్బేవాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. పంజాబ్‌లో కనీసం మూడు స్థానాల్లో బరిలోకి దించడానికి వారికి అభ్యర్థులు కూడా దొరకలేదు. గురుదాస్‌పుర్ నుంచి సన్నీ దేవోల్‌ను పోటీకి దింపారు. భాజపా సన్నీ దేవోల్, సన్నీ లియోనీ.. ఎవరిని బరిలోకి దింపినా కాంగ్రెస్ ప్రభంజనాన్ని అడ్డుకోలేరు అని పేర్కొన్నారు.

గురుదాస్‌పుర్ నియోజకవర్గం గురించి దేవోల్‌కు ఏ మాత్రం అవగాహన లేదంటూ మొదటి నుంచి విమర్శలు చేస్తున్నారు అక్కడి కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపీ సునీల్ జాఖర్. గురుదాస్‌పుర్‌లో సన్నీ దేవోల్ చేసిన చిన్నపాటి ప్రసంగాన్ని గుర్తు చేస్తూ ఎద్దేవా చేశారు. ఆయన అసలు ప్రసంగమే చేయలేదు. ఆయన సినిమాల్లోని చిన్న డైలాగ్ చెప్పారు. గురుదాస్‌పుర్ ప్రజలను అర్థం చేసుకోవడంలో ఆయన విఫలమై ఉంటారు అని జాఖర్ విరుచుకుపడ్డారు.

## మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన గుండా ప్రకాశ్‌రావు



వరంగల్ : వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్‌గా గుండా ప్రకాశ్‌రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత నెల 27వ తేదీన మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రకాశ్‌రావు శుక్రవారం మంచి ముహూర్తం ఉండటంతో తొలిసారిగా తన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, తెరాస వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్‌లు ఎంతో నమ్మకంతో మేయర్ పదవి ఇచ్చారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా వరంగల్ మహానగర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, అధికారులను సమన్వయపరిచి నగరాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు.

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బండ ప్రకాశ్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు నరేందర్, వినయభాస్కర్, కుడా ఛైర్మన్ మర్రి యాదవ రెడ్డి, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ వాసుదేవ రెడ్డి, రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకం కార్పొరేషన్ ఛైర్మన్ రాజయ్య యాదవ్, మహిళా కార్పొరేషన్ ఛైర్మన్ గుండు సుధారాణి, ఉపమేయర్, కార్పొరేటర్లు, తెరాస నాయకులు నూతన మేయర్‌ను ఈ సందర్భంగా అభినందించారు.

## సమకవి సమయం

### 'సెల్లు గోల'

అదే పనిగా వాగుతుంది నా సెల్లు
మాట్లాడేది మాత్రం సొల్లు
వాడతాను టాక్ టైము ఫుల్లు
భారీగా వస్తుంది నెలసరి బిల్లు
దానిని చూస్తే తూలుతుంది ఒళ్ళు
దానిని చూసి ఫ్రెండ్స్ పడతారు కుళ్ళు
పడుతుంది జేబుకు చిల్లు
వదిలేసాను ఉద్యోగం మిల్లు
అందుకే రాబడి మాత్రం నిల్లు
రోజూ నాన్న తీసుకుంటాడు క్లాసు
తిట్లన్నీ ఊర మాసు
ఇవేమి బాధలు దాసూ

... రచయిత
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : చైత్ర ; తిథి : అమావాస్య తె.4.09;
అశ్విని ప.3.58; ఉ.వ.11.41ల 1.24; రా.వ.1.47ల 3.26.

శనివారం
04 -05 -2019

**మేషం** : నిరుద్యోగులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. వ్యాపారాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. సాంఘిక, సేవా కార్యాక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తారు. ఉద్యోగుల శ్రమకు, నైపుణ్యతకు అధికారుల నుండి ప్రశంసలు లభిస్తాయి.

**వృషభం** : ట్రాన్స్‌పోర్ట్, ఆటోమొబైల్, మెకానికల్ రంగాల వారికి మిశ్రమ ఫలితం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలచోన అవసరం. ప్రయాణాలలో మెళకువ అవసరం. ఫైనాన్సు రంగమందు ఉన్నవారికి చాలా యోగం. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. మొండి బాకీలు కూడా వసూలు అగును. ప్రేమ వ్యవహారములు పరిష్కారమగును. నిరుద్యోగులకు మంచి జరుగును.

**మిధునం** : ఇతరుల కారణంగా మీ కార్యక్రమాలు వాయిదా పడటంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. విద్యార్థు లకు ఏకాగ్రత చాలా అవసరమని గమనించండి. నూతన పరిచయాలు ఏర్పడు తాయి. మొండి బాకాయిలి వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు.

**కర్కాటకం** : స్థిరచరాస్తుల విషయంలో ముఖ్యుల మధ్య విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది, మార్కెటింగ్, ప్రైవేటు సంస్థలలోని వారు అధిక శ్రమ, ఒత్తిడికి గురవుతారు. చేపట్టిన పనులలో కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తి కానరాగలదు.

**సింహం** : గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. ఊహించని ఖర్చులు, ఇతత్రతా చెల్లింపులు వల్ల చికాకులు తప్పవు. నిరుద్యోగులకు మధ్య వర్తుల పట్ల అప్రమత్త అవసరం. ప్రత్యర్థులు మిత్రులుగా మారి సహాయం అందిస్తారు.దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయసమకారం లభిస్తుంది.

**కన్య** : స్త్రీలకు చుట్టు పక్కల వారితో సంబంధ బాంధవ్యాలు నెలకొంటాయి. భాగస్వామికుల మధ్య నూతన విషయాలు చర్చకు వస్తాయి. బ్యాంకు పనులు వాయిదాపడుతాయి.ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవు తుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు.

**తుల** : విద్యార్థులకు తమ ధ్యేయం పట్ల ఆసక్తి, శ్రద్ధ పెరుగుతుంది. ప్రయోజనకరమైన విషయాలు చర్చించి సత్ఫలితాలు పొందుతారని చెప్పవచ్చు.

**వృశ్చికం** : ముఖ్యమైన వ్యవహారాలు గోప్యంగా ఉంచండి. స్త్రీలకు సన్నిహితుల నుండి అందిన ఆహ్వానాలు సంతృప్తినిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. గతంలో నిలిపి వేసిన వ్యాపారాలు, పనులు పునఃప్రారంభించటానికి చేయు యత్నాలు కలిసివస్తాయి.

**ధనుస్సు** : వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. రావలసిన ధనం అనుకోకుండా చేతికందును. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. సాంఘిక, సేవా కార్యక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తారు.

**మకరం** : మాట్లాడలేని చోట మౌనం వహించటం మంచిది. ఉద్యోగస్తుల శ్రమకు, నైపుణ్య తకు అధికారుల నుండి ప్రశంసలు లభిస్తాయి. సొంత వ్యాపారాల పట్ల ఆసక్తి పెరుగుతుంది.

**కుంభం** : వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులను ఎదు ర్కుంటారు. స్త్రీలతో సంభాషించేటప్పుడు సంయమనం పాటించండి. విద్యార్థి నులకు ఏకాగ్రత లోపం వల్ల ఆందోళన తప్పదు.. స్థిరచరాస్తుల విషయంలో ముఖ్యుల మధ్య విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది, మార్కెటింగ్, ప్రైవేటు సంస్థలలోని వారు అధిక శ్రమ, ఒత్తిడికి గురవుతారు.

**మీనం** :ఉపాధ్యాయులకు ఒత్తిడి, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికమవుతాయి. గృహంలో మార్పులు, చేర్పులకై ప్రయత్నాలు ఫలిస్తాయి. భూ సంబంధ వ్యవహారము యందు మధ్య వర్తిత్వం జరిపి సమస్యలు పరిష్కారం చేయుదురు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు.

## రామాయణం: సీతాదేవి వ్యక్తిత్వం.. ప్రత్యేకత



### సంకీర్తన

క్షమ..దయ...ధైర్యం...వివేకం...ఆత్మాభిమానం కలబోసిన ఉదాత్తమైన స్త్రీ పాత్ర సీత'. సతీ లేనిదే రామాయణం లేదు. సీత లేకుండా రాముని జీవితాన్ని అసలు ఊహించలేము. కాబట్టే రామాయణ ఇతిహాసంలో ఆమె పాత్రపై ఎందరో మహాను భావాలు మరియు మేథావులు పరిశోధనలు కూడా చేశారు. సీతలోని సుగుణాలు నేటి మగువలకు ఎంతో ఆదర్శం. ఆమె చరితం ఓ స్ఫూర్తిదాయకమైన కథాసాగరం. రామా యణంలో ఏ ఘట్టం తీసుకున్నా సీత గుణగుణాలు ప్రతి ఒక్కరికీ ఎంతో ఆదర్శప్రాయంగా నిలుస్తాయి... ధర్మమూర్తి: సీత ఒక ఇల్లాలిగా తన భర్త బాధ్యతలో, కర్తవ్య దీక్షలో తను కూడా పాలుపంచుకొని ఆదర్శ గృహిణిగా మారిన మహాసాధ్వి సీతాదేవీ'. రాముడు తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి అరణ్యవాసానికి వెళ్లినప్పుడు తన భర్త అడుగుజాడల్లో తనూ నడిచి, అతని కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి సిద్ధమైన ధర్మపత్నిగా తన ధర్మాన్ని నిర్వర్తించింది. దయాశీలి: పేదవారిని ఆదరించి అన్నం పెట్టాలన్న దయాగుణం గల స్త్రీమూర్తి సీత. అదే భావనతో తనింటికి మారువేషంలో బిక్షాటన వచ్చిన రావణుడికి లక్ష్మణరేఖ దాటి మరీ భిక్షం వేసిన దయామూర్తి ఆమె. తన రక్షణ కోసం పెట్టుకున్న నియమం కన్నా దానమే గొప్పదన్న నీతిని ఆమె ఈ సందర్భంలో వెల్లడిస్తున్నది. ధైర్యశాలి: పాతివ్రత్య నిరూపణ కోసం సీతను అగ్నిప్రవేశం చేయమని రాముడు అడిగినప్పుడు ధీరత్వంతో ఆ పనికి సిద్ధమైన ధైర్యశాలి సీత. రాముని మాటలు ఆమె గుండెను గాయపరిచినా సహనంతో భరించింది. తానే తప్పు చేయలేదన్న ఆమె ఆత్మవిశ్వాసం చివరికి నిందారోపణ చేసిన వారిని సైతం తలదించుకునేలా చేసింది. అభిమానవతి: సీతకు ఆత్మాభిమానం ఎక్కువ. చిత్రకూటానికి సీతారాములు వచ్చారని తెలిసి, ఆమె తండ్రి జనకుడు వారిని కలిసి వనవాసం పూర్తయ్యేదాకా మిథిలానగరానికి వచ్చి తనతో పాటు ఉండమని కోరినప్పుడు, ఆ మాటలను సున్నితంగా తిరస్కరించిన ఆత్మాభిమాని సీత. మెట్టినింటికొచ్చాక ఎన్ని విషమ పరిస్థితులెదురైనప్పటికీ తమే పరిష్కరించుకోవాలి గానీ, పుట్టింటి వారిని ఇబ్బంది పెట్టకూడన్న అభిమానవతి సీత. జంతు ప్రేమికురాలు: ప్రకృతి మీద, పశుపక్ష్యాదుల మీద ఎనలేని ప్రేమ కలిగిన స్త్రీమూర్తి సీత. అదే ప్రేమతో అందమైన జింకను తన కోసం తీసుకురమ్మని భర్తను అభ్యర్థిస్తుంది సీత. వివేకవంతురాలు: రావణాసురుడు తనను అపహరించి తీసుకెళ్లిపోతున్నప్పుడు, రాముడికి తన ఆనవాళ్లు చిక్కడం కోసం బంగారునగలను నేల మీద జారవిడిచిన వివేకవంతురాలు సీత. ప్రేమమూర్తి: సీతకు రామునిపై ఎంతటి ప్రేమానురాగాలంటే..ఆ ప్రేమలో తనను తానే మైమరిచిపోయేది. రావణుడి చెరలో బందీగా ఉండి కూడా నిత్యం శ్రీరామనామస్మరణ చేస్తూ అనుక్షణం పతి క్షేమాన్ని కోరేది. చైతన్యశీలి: సీత ఎంత చైతన్యశీలి అంటే అపాయంలో కూడా భయంతో ఆమె శత్రువులకు లొంగలేదు. రావణుడు సీతను బెదిరించి, తన వశం కావాలని ఆదేశించినప్పుడు, ఒక గడ్డిపరకను అడ్డంగా పెట్టుకొని నువ్వు నాకు దీనితో సమానం అని చెప్పకనే చెప్పి అతని ధర్మహీనతను ప్రశ్నించిన ప్రజావంతురాలామె.

క్షమాగుణం: రాక్షస సంహారం తర్వాత సీతను అవోకవనం నుంచి విడిపించి తీసుకువెళ్తున్న సమయంలో, తను బందీగా ఉన్నప్పుడు ఆ వనంలో తనను మాటలతో హింసించిన రాక్షసులకు ఏ కీడు తలపెట్టవద్దని, వారు స్వామిభక్తితో తమ బాధ్యతను మాత్రమే నిర్వర్తించారని హనుమంతునితో చెప్పిన క్షమాగుణం సీత సొంతం.

ఆదర్శమూర్తి: అడవిలో ఆశ్రమవాసిగా కాలం గడుపుతూ కూడా తన కుమారులను ప్రయోజకుల్ని చేయాలని ఎల్లవేళలా తపిస్తూ, వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడం ఆమె ఉత్తమ పెంపకానికి నిదర్శనం.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## జగ్గమ్మ రిజర్వాయర్ ప్రాంతాన్ని సందర్శించిన అవంతి శ్రీనివాస్



భీమునిపట్నం : భీమిలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు ఆనందపురం మండలంలోని కుశులవాడ పంచాయతీ చిన్నయ్యపాలెం వద్ద నిర్మించతలపెట్టిన జగ్గమ్మ రిజర్వాయర్ యొక్క ప్రాంతాన్ని సందర్శించారు అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు మూడు వేల ఎకరాల భూమి ముప్పయి సంవత్సరాల క్రితం జగ్గమ్మ రిజర్వాయర్ కోసం ప్రతిపాదించినా నేటివరకు పనులు ప్రారంభం కాకపోవడంతో రైతులు పంట భూములకు నీరు అందుతుందనే కల కలగానే వుండిపోయిందని తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి అవ్వగానే ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో వైసిపి నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు శ్రీశ్రీశ్రీ నూకాలమ్మవారి నెల పండగ

భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ వారి ఉత్సవాలు గత నెలలో అందరి సహకారంతో ఘనంగా జరిగాయి. దాని నిమిత్తం నేడు నెల పండగ చేస్తున్నామని ఉత్సవ కమిటి అధ్యక్షులు కదిరి జగన్నాథం తెలిపారు. ఆలయ పూజారి చౌదరి సత్యరాజు ఆద్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తామని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు గంటస్తంభం వద్ద దాతలకు, అధికారులకు, వాలంటీర్లకు జ్ఞాపికలు అందజేస్తామని. అనంతరం సాంస్కృతిక కార్యక్రమం జరుగునని కదిరి జగన్నాథం తెలిపారు.

## జెండా ఎగురవేసేందుకు ఏర్పాటు చేసిన దిమ్మను తొలగించడం అన్యాయం



విశాఖపట్నం : టౌన్ కొత్త రోడ్డు ప్రాంతంలో 400మంది ముఠా కార్మికులు లోడింగ్ అన్‌లోడింగ్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. తన సంఘం జెండా ఎగురవేసేందుకు జెండా పార్టీ మరియు దిమ్మ ఏర్పాటు చేసుకున్నారు. దీనివలన ఇతరులకు కాని ట్రాఫిక్‌కి కాని ఎటువంటి ఆటంకం కలగలేదు. అయినప్పటికి టౌన్ ప్లానింగ్ డిపార్టుమెంట్ వారు దీన్ని తొలగించడం జరిగింది. కమిషన్ ఆదేశాలు వున్నాయని చెప్పడం జరిగింది. గాజుల వీధిలో ప్రజలకు ఉపయోగ పడుతున్నా మంచినీటి ట్యాంకుని తొలగించి ఆ స్థానంలో బడ్డి పెట్టుకున్నారని ప్రజలు ఎన్ని ఫిర్యా దులు చేసినా టౌన్ ప్లానింగ్ వారు ఎటు వంటి చర్య తీసుకోలేదు కాని ఎటువంటి ఫిర్యాదు లేక పోయినా ఎవరికి ఆటం కం కల్గించక పోయినా ముఠా కార్మికులు వేసుకున్న జెండా దిమ్మను తొలగించడం అన్యాయం. కావున జెండా వేసుకునేందుకు అనుమతి ఇప్పించగలరని కోరు తున్నాము.

**CHANGE OF NAME**

I, VENKATA SATYA CHANDRA KALA GANTA W/o. Rama Krishna, Aged 36 years, residing at D.No.7-18/4/1, Chandu Nilayam, Prasanthi nagar, Pendurthi, Visakhapatnam-531 173 do here by declared that I changed my Old name VENKATA SATYA CHANDRA KALA GANTA to new name VENKATA SATYA VARAHA CHITTI CHANDRA KALA GANTA I request all to consider my name VENKATA SATYA VARAHA CHITTI CHANDRA KALA GANTA from today onwards.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute. No. 237 / 2018**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Waltair Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. G.V.Nageswara Rao & Others ...Opponents**
**OP-4 : Mulakalapalli Surya Prakash Rao, S/o. Apparao, Hindu, Aged 47 years, R/o. D.No.20-4-1, Durgavanipalem, R.H.Colony, Pedagantyada, Visakhapatnam-530044.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through thi publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **06-06-2019 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 06-06-2019**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

# తాండవ రిజర్వాయర్‌ను సందర్శించిన సీపీఐ బృందం



తాండవ జలాశయాన్ని పరిశీలిస్తున్న సీపీఐ బృందం

నాతవరం : తాండవ రిజర్వాయర్‌ను శుక్రవారం సిపిఐ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని రిజర్వాయర్లను పరిశీలన చేసి జిల్లా యంత్రాంగానికి ఒక నివేదిక ఇవ్వడానికే ఈ పర్యటన చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా నాతవరం మండలం తాండవ రిజర్వాయర్‌ను పరిశీలించడానికి వచ్చామన్నారు. విశాఖ జిల్లాలో ఉన్న తాండవ రిజర్వాయర్ విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలకు సంబంధించి సుమారు 55వేల ఎకరాల పంట పొలాలకు నీరు అందిస్తుందన్నారు. గత రెండు సంవత్సరాలుగా వర్షాభావం పరిస్థితుల నేపధ్యంలో రిజర్వాయర్లన్నీ కూడా అడుగంటిపోవడం జరుగుతుందని వాపోయారు. తాండవ రిజర్వాయర్ కూడా చాలా వరకు నీటి పరిమాణం తగ్గి చెరువులా కనిపిస్తుం దన్నారు. భవిష్యత్‌లో రైతులకు పంట పొలాలకు నీరు అందించడానికి ప్రభుత్వం ఇప్పటి నుండే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వాయర్ల పరిశీలన చేసి జిల్లా యంత్రాంగానికి నివేదిక అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు డిసిహెచ్. రాజుబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, జిల్లా సమితి సభ్యురాలు కె.భవాని, మండల కార్యదర్శి డి.అజయ్ బాబు, మండల సమితి సభ్యులు కె. నాగేశ్వరరావు, ఇ.మాణి క్యం, ఇ.అప్పారావు, కె.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాలామృతంపై అవగాహన సదస్సు



విశాఖపట్నం : పోషణ వేడుకలలో భాగంగా అర్బన్-2 ప్రాజెక్ట్ మద్దిలపాలెం సెక్టార్‌లో గల కెఆర్ఎం.కాలనీ-1 అంగన్‌వాడీ కేంద్రంలో బాలామృతంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఆర్.సుబ్బలక్ష్మి మాట్లాడుతూ బాలామృతంలోఉ అన్ని పోషకాలు పుష్కలంగా వున్నాయని, బాలామృతం అనేక విధాలుగా పిల్లలకు తినిపించవచ్చని తల్లులకు తెలియబరిచారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐవైఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం



ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గొలుగొండ : అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) 60వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విశాఖజిల్లా సమితి ఆధ్వర్యంలో గొలుగొండ గ్రామంలో ఏఐవైఎఫ్ సీనియర్ నాయకులు, గౌరవ అధ్యక్షులు మేకా భాస్కర రావు శుక్రవారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ మాట్లాడుతూ అఖిలభారత యువజన సమాఖ్య మొదట 1934లో ఆంధ్ర రాష్ట్ర యువజన సంఘంగా ఏర్పడి స్వాతంత్రం పోరాటంలో యువకులను సమీకరించి వీరోచిత పోరాటం చేసిందన్నారు. ఈ దేశ దాశ్య శృంఖలాలు తెంచడంలో తన వంతు పాత్ర పోషించిందన్నారు. స్వాతంత్రం తర్వాత ఆ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందించే ద్యేయంగా 1959 మే 3వ తేదీన ఢిల్లీలో అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆవిర్భవించిందన్నారు. భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామ రాజు వంటి విప్లవ వీరుల స్పూర్తితో 18 సంవత్సరాలు నిండిన యువతకు తమ పోరాటం ద్వారా ఓటు హక్కు సాధించడంలో అద్వితీయ మైన పాత్ర వహించిందన్నారు. అలాగే అవినీతి అంతం ఏఐవైఎఫ్ పంతం అని నినాదించి రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యో గాల భర్తీ చేయాలని, రాష్ట్రంలో 4.5 లక్షల ఉద్యోగాల భర్తీ చేయాలని, నిరుద్యోగులకు నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి చెల్లించాలని, స్థానిక సంస్థలకు యువతకు ఎక్కువ శాతం ఉద్యోగా వకాశాలు కల్పించాలని, దేశవ్యాప్తంగా జాబ్ ఆర్ జైల్ అనే నినాదంతో నేటికి పోరాడుతుందన్నారు. కేంద్ర రాష్ట్రమంత్రులు అధికారంలోకి వచ్చి నేటికీ యువతకు నిరాశ మిగిల్చారన్నారు. మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకిస్తూ మరింత ఉద్యమాలు చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.భాస్క రరావు, టి.చిన్నారావు పాల్గొన్నారు.

# ప్రజల ఆదరణ-అభిమానమే నన్ను గెలిపిస్తుంది

## ఉపముఖ్యమంత్రి చినరాజప్ప



పెద్దాపురం: అభ్యర్థుల ఎన్నిక నుండి పోలింగు పూర్తి అయ్యే వరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమిష్టి కృషి, పట్టుదల వలన అభ్యర్థులు ఈ ఎన్నికలలో ఘన విజయం సాధించగలరని ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి చినరాజప్ప అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్త సమీక్షా సమా వేశంలో మంత్రి ప్రసంగించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు అమలు చేస్తున్న అనేక పథకాలే ప్రజలకు ఉపయో గపడగలవని, అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలకు నేను ఎల్లవేళల అందుబాటులో ఉండి, వారి అభివృద్ధి, సంక్షేమం కొరకు పాటు పడ్డానని, అందువలన ప్రజలు నన్ను తప్పక ఆశీర్వదించగలరని చినరాజప్ప విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ముత్యాల రాజబ్బాయి, రంధి సత్య నారాయణ, రాజా సూరిబాబురాజు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్యాహ్నబోజన పథకం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు

### ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘువర్మ

భీమునిపట్నం : వేసవి సెలవుల్లో మద్యాహ్న బోజన పథకం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని ఉత్తరాంధ్ర ఉపాద్యాయ ఎం,ఎల్.సి.పాకలపాటి రఘువర్మ అన్నారు.శుక్రవారం ఉదయం ఆయన విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ చాలా పాటసాలలో విధ్యార్థులు భోజనం చేయడం లేదని పది శాతం మంది విద్యార్ధులు కూడా రావడం లేదని ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఈ పదకం అమలుచేయాలని ఉత్తర్వులు విడుదల చేశారని అన్నారు. ఉపాధ్యాయులను ఈ కార్యక్రమములో బాధ్యులను చేయడం తగదన్నారు సెలవుల్లో శిక్షణా కార్యక్రమాలు పెట్టడం సరికాదని అన్నారు. అలాగే ఏక రూప దుస్తుల కోసం విద్యార్థుల కొలతలను ఈ సెలవులలో ఇవ్వాలని అదికారులు ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. విశాఖ జిల్లా తెలుగునాడు ఉపాద్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి పివిఎస్ రాజేంద్ర వర్మ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉపాద్యాయల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో డొకర శ్రీనివాసరావు, ఆర్.ఆదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ సి.హెచ్.గోవిందరావుకు వినతి పత్రం



భీమునిపట్నం : స్థానిక బీచ్ లో హుదూద్ కు ముందు ఛత్రపతి శివాజీ విగ్రహం వుండేది గత ఐదు సంవత్సరాల గా విగ్రహం ఆదరణకు నోచుకోలేదని, ఛత్రపతి శివాజీ వంటి పోరాట యోధుడిని నిరాదరణ కు గురిచేయడం కేవలం భీమిలి జి.వి.ఎం.సి. జోనల్ కార్యాలయం వారికి మాత్రమే సాధ్యం అని యావత్ లోకం సిగ్గుపడేల వ్యవహరించటం మంచిదికాదని భీమిలి శివసేన అభ్యర్థి గండికోట రాజేష్ ఆవేదన వ్యక్తం చెసారు. గతం లో కూడా ఫిర్యాదు చేశామని సమస్య పరిష్కారిస్తామని చెప్పి నేటీకి యెటువంటి చర్యలు తీసుకోక పోవటం పై ప్రస్తుత జోనల్ కమీషనర్ సి.హెచ్.గోవిందరావు కి వినతి పత్రాన్ని అందజేసారు. ఈ విషయం పై జోనల్ కమీషనర్ స్పందిస్తూ త్వరలో సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు, అలాగే జోనల్ కార్యాలయం పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని కోరుతూ ఆర్జి అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమునిపట్నం లో అనేక నిబంధనలకు విరుద్దంగా ఉన్న కట్టడాలను గురించి ఎన్ని సార్లు ప్రశ్నించాలని కొరారు. ఎ.సి.పి.అందుబాటులా లేకపోవటం తో జోనల్ కమీషనర్ కు అర్జిని అందచేశారు.

## భీమిలి డివిజన్ 16వ వార్డు తోటవీధిలో సమస్యలను పరిష్కరించాలి



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 16 వ వార్డ్ తోటవీధిలో సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది ప్రధాన సమస్యలుగా మంచినీరు, కాలువలో చెత్త నిల్వ ఉండిపోవడం మరుగుదొడ్లు లేకపోవడం, వంటి సమస్యల వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని అక్కడి ప్రజలు పరిష్కారం చేయాలని, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం చేస్తామని.వైసిపి స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త.ప్రభాకర్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి వై..సి.పి యూత్ సభ్యులు శిల్ల.వంశి క్రిష్ణ రెడ్డి, రాంభుక్త.ప్రభాకర్ నాయుడు,అల్లిపిలి.కోదండరావు ,ప్రవీణ్ నండూరి, చెన్నఅశోక్, బేత.కార్తీక్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు మీడియా సమావేశం



భీమునిపట్నం : భీమిలి వైసిపి ఎమ్యెల్యే అభ్యర్ధి అవంతి శ్రీనివాస్ నివాసంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో పార్టీ నేతలు మాట్లాడుతూ విశాఖ జిల్లాలోని ఫోని తుఫాన్ ప్రభావం వలన మత్స్యకారులకు చాలా నష్టం జరిగింది అధికారులు తక్షణమే తుఫాన్ ముంపు ప్రాంతాల్లో శానిటేషన్,మంచినీళ్లు,ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు.సార్వత్రిక ఎన్నికల ఫలితాలు దగ్గర అవుతున్న సందర్భంగా కౌంటింగ్ కోసం ప్రతి జిల్లాలో పత్యేక అధికారులను నియమించాలని ఎలక్షన్ కమిషర్ ని కోరారు, అలాగే .పోస్టల్ బ్యాలెట్ జాబితాను ప్రభుత్వ అండతో తెలుగుదేశం పార్టీ నాయకులు అభ్యర్థులు దొంగిలించి ఆడియో కాన్ఫరెన్స్ ఎలా నిర్వహిస్తారని ,మేము ఎన్ని సార్లు మీ ఆఫీస్ కి వచ్చి అడిగినా ఇవ్వని డేటా తెలుగుదేశం అభ్యర్థులకు ఎలా ఇచ్చారో అధికారులు సమాధానం చెప్పాలని కోరారు. .రాష్టంలో ఏలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున జి.వి.ఎం.సి ఎలక్షన్ కోసం వార్డుల ఓటర్ల జాబితా పక్రియ నిలిపి వెయ్యాలని కోరారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంశీకృష్ణ, విశాఖ పార్లమెంట్ అభ్యర్ధి ఎం.వి.వి. .సత్యనారాయణ, భీమిలి వైసిపి ఎమ్యెల్యే అభ్యర్ది, కన్వీనర్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తూర్పు కన్వీనర్ అక్కరమాని.విజయనిర్మల ,గాజువాక కన్వీనర్ తిప్పల నాగిరెడ్డి,పెందుర్తి కన్వీనర్ ఆధీప్ రాజ్,ఉత్తరం కన్వీనర్ కె.కె.రాజు,దక్షిణ కన్వీనర్ ద్రోణంరాజు శ్రీనివాస్, పశ్చిమ కన్వీనర్ మళ్ళ.విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## సతీష్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా ఆదిత్యలో మెగా రక్త దానం




కాకినాడ : ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ప్రత్యేక రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్ డైరెక్టర్ డా.ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రతి ఏటా ఆయన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగు తుందని దానితో పాటు ఈ సంవత్సరం ఆదిత్య సిబ్బంది రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని, ఈ రక్త దానశిబిరంలో సూరంపాలెం విద్యాప్రాం గణంలో గల సిబ్బంది పాల్గొని ఎంతో ఉత్సాహంగా రక్తదానం చేసారు. రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించిన డా.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రక్తనిల్వ కేంద్రాలలో (బ్లడ్ బ్యాంకు) తగ్గుతున్నరక్త నిల్వలు అనే వార్తను చూసి తమ ఆదిత్య సిబ్బంది ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న ముగ్గురకు ప్రాణదానం చేసిన వాళ్ళం అవుతామని,ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు మూడు నెలలకు ఒక సారి నిరభ్యంతరంగా రక్తదానం చేయవచ్చు అని తెలిపారు.వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాకులను అభినందిస్తూ జిల్లాలో రక్తదానం అనగానే ఆదిత్య గుర్తుకు వచ్చేలా గుర్తింపు వచ్చిందంటే అది ఆదిత్య సిబ్బంది,విద్యార్థుల కృషి ఫలితమే అని అన్నారు.వేసవిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన సిబ్బందికి రోటరీ క్లబ్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.టి.కె. రామ కృష్ణారావు, డా.ఆదిరెడ్డి రమేష్, డా.కె.రవిశంకర్, ప్రొ. వై.సురేంద్ర నాథ్ రెడ్డి, డా.వి.శ్రీనివాస్ రావు, డా.రమాశ్రీ, ప్రొ. ఎ.రామకృష్ణ వివిధ కళాశాలలకు చెందిన వివిధ విభాగాధి పతులు ఎన్.ఎస్. ఎస్.కో.ఆర్డినేటర్స్,కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంకు జిల్లా అధ్యక్షులు ఎస్.చిరంజీవిరెడ్డి,రోటరీ చైర్మన్ ఆనంద్, కార్యదర్శి సి.హెచ్.పెద్ద రాజు, డా.కామ రాజు, సిబ్బంది పాల్గొని సతీష్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.




# ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యావచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి.సత్యనారాయణ గారి ఆద్వర్యంలో చల్లపల్లి.ప్రసాద్ శర్మ,కోంపెల్ల.మూర్తి,కూచిబోట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు

నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసి ఈరంకి.జగన్నాధరావు, ఆలయ అధికారులు, సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేసారు.

# పుంత ఆక్రమణపై తహశీల్దారుకు ఫిర్యాదు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో గత రెండు రోజుల నుండి రైతులకు సంభందమైన కండి పుంత భాగం ఆక్రమణకు గురి అవ్వడంతో ఆక్రమణకు పాల్పడిన కలిదిండి.భాస్కర నారాయణ పై చర్యలు తీసుకోవాలని,అలాగే కండి పుంతను సర్వే చేసి పునరుద్ధరణ చేయాలని శుక్రవారం శంఖవరం మండల తహశీల్దారుకు ఆక్రమణకు గురి అవుతున్న కండి పుంతపై ఫిర్యాదు చేసారు.అలాగే పుంత భాగం కాలిబాట,జలధార బాట,బండి బాటకు ఆధారంగా ఉన్నది.అలాగే ఈ పుంత భాగం 137 సర్వే నెంబరు లో ఉన్నది.అలాగే ఈ సర్వే నంబరుకు ఇరువైపులా సుమారు 100 ఎకరాల ఆయుకట్టు కలదు.ఈ పుంత భాగం ఆక్రమణకు గురి అవ్వడంతో దీని మీద ఆదార పడిన చిన్న,సన్నకారు రైతులు ఆధారపడి ఈ పుంత భాగం ద్వారానే ట్రాక్టర్లతో దమ్ము పట్టడం,వెళ్లే దారి అవ్వడం వలన ఈ పుంత చిన్న,సన్నకారు రైతులకు పూర్తిగా ఆధారపడి ఉన్నారు.కావున పుంత అందరి రైతులకు ఆధారంగా ఉన్న కారణంగా పుంతను సర్వే చేయించి తద్వారా రైతులకు మేలు చేసే విధంగా ఉండాలని తహశీల్దారు కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.రైతులకు స్థానిక నాయకులు సరమర్ల.మధుబాబు,రాయి.శ్రీనివాస్,బండారు.సురేష్ మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు కొత్త.సత్యనారాయణ,గూనూరు.సత్యనారాయణ, మత్తల.సన్నబాబు,దానరి.బంగారయ్య,మడ్డు.సింహచలం తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న మెమోరియల్ క్రికెట్ విజేతగా బిక్కవోలు

## రన్నర్స్ పెదబ్రహ్మదేవం



సామర్లకోట / కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామంలో గత వారం రోజులుగా ఉత్సాహంగా జరుతున్న తోటకూర వీరశంకరం (వీరన్న)మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్‌లో బిక్కవోలు - పెదబ్రహ్మదేవం జట్లు తలపడగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన బిక్కవోలు జట్టు ప్రధమ స్థానంలో విజేతగా నిలవగా ,రన్నర్స్‌గా పెదబ్రహ్మదేవం జట్టు సరిపెట్టు కొంది. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కీ.శే.వీరన్న మిత్రులు గ్రామ పెద్దలు వైఎస్సార్‌సీపీ. నాయకులు మలకల సూర్యారావు పాల్గొని బహుమతులు అందజేశారు. వీరశంకరం సోదరులు తోటకూర పెద రామారావు, రాగేష్, స్నేహితులు తోటకూర సత్తిబాబు, నాగేంద్రకుమార్, సూర్యప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వీరశంకరం అందరికీ ఆప్తుడని,స్నేహశీలి, గ్రామస్థాయిలో రాజకీయంగా మంచి సంబంధాలు నెలకొల్పేవాడని అంతే కాకుండా నాటక రంగంలో సైతం ఎన్నో పాత్రలను వేసి మంచి గుర్తింపు పొందారని అన్నారు. సతీష్ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడా కారులకు అభినందనలు తెలియజేశారు,ఈకార్యక్రమంలో పాల్గొన్న పెద్దల కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో వ్యయప్రయాసలకోర్చి మంచి కార్యక్రమం నిర్వహించిన వీరన్న కుమారుడు సతీష్ ను అందరూ అభినందించారు. క్రీడాకారులంతా పూర్తి స్నేహపూర్వక వాతావరణంలో అట ను అస్వాదించారు.

# సత్యదేవుని కళ్యాణానికి ఉన్నతాధికారులకు ఆహ్వానం

అన్నవరం......తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరిపై హరిహర హిరణ్యగర్భ త్రిమూర్త్యాత్మక స్వరూపంగా ఆద్యాది మహాలక్ష్మీ సమేతుడై భక్తులపాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ వీర వేంకట సత్యన్నారాయణ స్వామివారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 14 వైశాఖ శుద్ధ దశమి మంగళవారం నుంచి 19వ తేదీ వైశాఖ బహుళ పాడ్యమి వరకూ జరుగనున్నాయి.ఈ నెల 15వ తేదీ వైశాఖ శుద్ధ ఏకాదశి రాత్రి 9 గంటలకు స్వామివారి దివ్యకళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించడానికి ఆలయ అధికారులు అన్నిఏర్పాట్లు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో స్వామివారి కళ్యాణానికి రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ, దేవాదాయశాఖ ఉన్నతాధికారులను ఈ.ఓ ఎం.వి.సురేష్ బాబు శుక్రవారం ఆహ్వానించారు.ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎల్.వి. సుబ్రహ్మణ్యం,దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి మన్మోహనసింగ్ లను వారివారి కార్యాలయాలలో కలిసి వేదాశీర్వచనాలతో కళ్యాణోత్సవ ఆహ్వానపత్రికలను అందజేశారు.అదేవిధంగా దేవాదాయ కమీషనర్ ఎం. పద్మ, అదనపు కమీషనర్లు చంద్రకుమార్, కె. రామచంద్రమోహన్ లకు కూడా ఆహ్వానాలను అందజేసి కళ్యాణోత్సవాలకు విచ్చేయ వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పి.ఆర్.ఓ తులా.రాముడు, ఆలయ వేదపండితులు పాల్గొన్నారు.

## ఆగివున్న లారీని ఢీ కొట్టిన టాటా మ్యాజిక్ : డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

యలమంచిలి, యలమంచిలి మండలం మర్రిబంద గ్రామానికి సమీపంలో ఖాళీ బీర్ బోటిళ్లతో టాటా మ్యాజిక్ ఆగివున్న లారీని ఢీకొని బోల్తాపడింది. ఈ సంఘటనలో ఎవరికీ ఏమీ కాకపోయినప్పటికి ఖాళీ సీసాలు రోడ్డుమీద చిందరవందరగా పడి వాహనదారులు ఇబ్బందిపడ్డారు. టాటా మ్యాజిక్ డ్రైవర్ ఫోన్‌లో మాట్లాడుతూ నిర్లక్ష్యంగా నడపడం వల్ల ఈ రోడ్డు ప్రమాదం జరిగినట్లుగా ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ సంఘటనపై యలమంచిలి రూరల్ ఎస్ఐ సంతోష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం: జడ్పీ ఛైర్మన్

చింతపల్లి : రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలను సక్రమంగా నిర్వహించని ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని ఏవిధంగా పరిపాలి స్తారని జిల్లా పరిషత్ ఛైర్మన్ నేనావత్ బాలు నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి దొంతం అలివేలు, ఎంపీటీసీ సభ్యులు నల్లవెల్లి సదానందం, కాసారపు శ్వేతను గెలిపిం చాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు.

# విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకోవాలి



విశాఖపట్నం : వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు మనోవికాస శిక్షణా శిబిరం ప్రారంభించినాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్రీలాన్సర్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ఎన్.ఎల్.భగవాన్ హాజరయి జ్యోతిని వెలిగించి మనోవికాస శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ శిక్షణా శిబిరాల ద్వారా విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించు కోవాలన్నారు. శిక్షణా శిబిరాలలో ప్రతి అంశంపై చక్కని అవగాహన పెంచుకొని ఉన్నతమైన విద్యార్థులుగా వెలుగొందాలన్నారు. సంస్థ అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు భక్తిని, సంస్కారాన్ని అలవరుచుకోవాలని సూచించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి పి.జగన్మోహన్‌రావు శ్రీ గీతా ప్రచార సమితి చేపడుతున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, శిక్షణా శిబిరం చైర్ పర్సన్ డి.కనకవల్లి, సంస్థ కార్యదర్శి ఎం.వనజాదేవి, కోశాధికారి జి.వి.ఆర్.ప్రసాద్, శ్రీ గీతా ప్రచార సమితి సభ్యులు, సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాతా మరణాల నివారణ అంశపై సమీక్ష



కాకినాడ : మాతా మరణాల నియంత్రణకు కేరళ రాష్ట్రంలో విజయవంతంగా అమలు పరచిన వైద్య ప్రక్రియలను జిల్లాలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్తి కేయ మిశ్రా వైద్యాధికారులను కోరారు.

శుక్రవారం ఉదయం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి మాతా శిశు విభాగం లెక్టర్ హాలులో మాతా మరణాల నివారణ అంశ పై వైద్యులు, వైద్య విద్యార్థులకు ఆర్ ఎంసి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖల ఆద్వర్యంలో ప్రత్యేక వర్క్ షాపు నిర్వహించారు. ఈ వర్క్ షాపులో కేరళ, పాల్కడ్ నుండి విచ్చేసిన ప్రముఖ గైనకాలజిస్ట్ డా. హెచ్.సమర్ధరామ్ కేరళ రాష్ట్రంలో మాతా మరణాల నియంత్రణకు అమలు పరచిన నూతన వైద్య ప్రక్రియలైన ఎస్ఆర్-పిపి హెచ్ సక్షన్ కాన్యులా, ఓరల్ హైడ్రేషన్ అంశాలను ప్రజెంటేషన్ ద్వారా సభికులకు వివరించారు. జిల్లా కలెక్టర్ కార్తి కేయ మిశ్రా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దేశంలో మాతా మరణాలకు ప్రధాన కారణం ఆడ బిడ్డల శారీరక, మానసిక ఆరోగ్యం నిర్లక్ష్యానికి గురికావడమేనని పేర్కొన్నారు. అలాగే మాతా మరణాలకు మూలం కూడా మాతృగర్భంలోనే ఉంటోందని, శారీరక పౌష్టికత, ఆరోగ్యం లేని మహిళ గర్భం నుండి జనించిన ఆడ శిశువులకు తల్లి దుర్బలతలే సంక్రమించడం వల్ల గర్భధారణ ఒత్తిడి, సమస్యలను తట్టుకునే సామర్థ్యాలు కొరవతున్నాయన్నారు. సృష్టిలో అపురూపమైన గర్భధారణ, ప్రసవం ఘట్టాలను సురక్షితంగా ఎదుర్కొనేందుకు ఆడబిడ్డ 20 సంవత్సరాల పాటు సమాయత్తం కావాల్సి ఉందని, ఇందుకు ఆడబిడ్డల శారీరక వికాసం, ఆరోగ్యాల పై సమాజం, కుటుంబం ప్రత్యేక శ్రద్ధ, బాధ్యత వహించాలన్నారు. దురదృష్టవశాత్తు ఆడ బిడ్డల పట్ల సమాజంలో వివక్ష కొనసాగుతోందని, చదువు, సాధికాత కలిగిన మహిళ లైన తల్లి, అత్తలు కూడా తమ కూతురు, కోడలు ఆడబిడ్డకు జన్మనిచ్చినపుడు నిరాసతో కూడిన తొలి స్పందన వ్యక్తం చేయడం శోచనీయమన్నారు. మాతా శిశు మరణాల నివారణ లక్ష్యంగా ప్రభుత్వం ఎన్నో పౌష్టికాహార, ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతోందని, అయితే గర్భధారణ గుర్తించాక చేపట్టే పోషణా కార్యక్రమాల కన్నా శైశవ దశ నుండి యవ్వన దశ వరకూ ఆడ బిడ్డకు నిరంతరం అందించే పోషణ, సంరక్షణలే మంచి ఫలితాలు ఇస్తాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఇందుకు మగ, ఆడ బిడ్డల మద్య వివక్ష విడనాడి ఇరువురిని సమభావనతో సాకే పరిణితి సమాజంలో పెంపొందాలని ఆయన కాంక్షించారు. కేరళ రాష్ట్రంలో మాతా మరణాల నివారణకు విశేష కృషి చేసిన మనరాష్ట్రానికే చెందిన వైద్యులు డా. సమర్థ రామ్ జిల్లాకు విచ్చేసి, ఈ రంగంలో ఆయన గడించిన అపార మైన అనుభవాన్ని వర్కుషాపు ద్వారా జిల్లా వైద్యాధికారులతో పంచుకోవడం పట్ల జిల్లా కలెక్టర్ హర్ష వ్యక్తం చేశారు. విజయవంతమైన, నిరూపితమైన డా.సమర్థ రామ్ వినూత్న వైద్య ప్రక్రియలను జిల్లా వైద్యాధికారులు అనుసరించి జిల్లాలో యంయంఆర్ రేటును కనిష్ట స్థాయికి నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఇమ్యునో మాల్ అడాప్షన్ వల్ల గర్భిణులలో అధిక రక్తస్రావాన్ని కలిగించి ప్రసూతి మరణానికి కారణమౌతున్న ఎస్ఎఫ్ ఎల్టి-1 యాంటియాంజియోజెనిసిక్ ప్రొటీన్ ను తొలగించేందుకు తాను అనుసరించిన సురక్షితమైన, సరళ మైన ఎస్ఆర్-పిపి హెచ్ కాన్యులా, ఓరల్ హైడ్రేషన్ విధానాలను డా.సమర్థ రామ్ వైద్యులు, విద్యార్థులకు వివరించారు. ఈ సమావేశంలో డిఎం హెచ్ ఓ డా.రమేష్ కిషోర్, రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.మహాలక్ష్మి, కాకినాడ జిజి హెచ్ సూపరింటెండెంట్ డా.రాఘవేంద్రరావు, వైద్యాధికారులు డా.యం.పవన్ కుమార్, డా. టిఎస్ఆర్ మూర్తి, డా. కేశవప్రసాద్, డా.మల్లిక్, ఆసుపత్రి గైనిక్ విభాగాధిపతి డా.అనూరాధ, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసిపి సమావేశాన్నిజయప్రదంచేయండి నాయకులు, కార్యకర్తలుకు పైలాపిలుపు



పరవాడ:మండలకేంద్రమైనపరవాడ వైసిపికార్యలయంలో అదివారము వైసిపి కార్యకర్తలుసమావేశము నిర్వహించబడు తుందనీవైసిపిరాష్టసిఇసి సభ్యులుపైల శ్రీనువాసురావుతెలిపారు.

శుక్రవారము అయనతనస్వగ్రహంలో విజయభాను ప్రతినిదితో మాట్లడుతూ ఆదివారం ఉదయం 10 గంలకు పరవాడ మండల వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు సమావేశాన్ని పరవాడ వైఎస్సార్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేయబడుతుందనీ,ఈ సమావేశంలో అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో వోటింగ్ సరళి మరియు పార్టీ యొక్క విజయావకాశాలు మరియు పార్టీ నాయకుల, కార్యకర్తల పనితీరు ల పై సమీక్షలునిర్వహించ బడుతుందనీ అన్నారు.

ఈ యొక్క సమావేశానికి పెందుర్తి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,మండల పార్టీ అధ్యక్షుడు సిరిపురపు అప్పలనా యుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు పాల్గొంటారని తెలిపారు. ఈసమావేశానికి మండలములోగల వైసిపినాయకులు, కార్యకర్తలువిదిగాహజరై ఈకార్యక్రమాన్ని జయప్రదము చేయాలనీ పైలశ్రీనువాస్ కోరారు.

# ధర్మవరం రామాలయం పున: నిర్మాణానికి జనసేన నాయకులు అర్ధిక సహాయం

యలమంచిలి, యలమంచిలి : మున్సిపాలిటీలో ధర్మవరం రామాలయం పున: నిర్మాణం కొరకు యలమంచిలి నియోజకవర్గ జనసేన నాయకులు సుందరపు వెంకట సతీష్‌కుమార్ 2 లక్షల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సుందరపు వెంకటసతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సమాన న్యాయం చేసేందుకు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని ప్రజా శ్రేయస్సు కోరుకునే తామంతా ఈ పార్టీకి కట్టుబడి పనిచేసామని అన్నారు. గట నెల 11వ తేదిన జరిగిన ఎన్నికలలో యలమంచిలి జనసేన అభ్యర్థిగా పోటి చేసిన సందరపు విజయ్‌కుమార్ అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భోదపు శ్రీను, లవుడు లోవరాజు, కొఠారు నరేష్, బాబ్జి, ప్రకాష్,



రాజు, సుధాకర్, నాయుడు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆవు దూడ వింత ప్రవర్తన!



వేలూరు: తమిళనాడులోని వేలూరు జిల్లా ఆంబూరు సమీపంలో ఒక దూడ వింతగా ప్రవర్తిస్తోంది. మనిషి లాగా ఇంట్లోనే తిరుగుతూ ఇంట్లోనే మనుషులతో కలిసి నిద్రపోతోంది. వేలూరు జిల్లా ఆంబూరు సమీపంలోని వీరంగుప్పం గ్రామానికి చెందిన ఆనందన్ ఇంట్లోని ఓ దూడ మానవుడి లాగా ప్రవర్తిస్తూ ఇంట్లోనే మనుషులతో తిరుగుతోంది. తల్లి ఆవుతో కాకుండా ఇంట్లో వారితో కలిసి చాపపై తలకింద దిండు పెట్టుకొని పడుకుంటోందని యజమాని తెలిపారు.చిన్న పిల్లల కోసం తీసుకొచ్చే తినుబండారాలను తింటోందన్నారు. పాటలు విని సంగీతానికి తగ్గట్లు అది నాట్యం చేస్తూ పలువురిని ఆకట్టుకుంటోంది. ఆకలి వేసినప్పుడు మాత్రమే తల్లి ఆవు వద్దకు వెళ్లి పాలు తాగుతోందట.

## హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్‌లో స్టాండర్డ్ లైఫ్ వాటా విక్రయం

న్యూఢిల్లీ: హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్‌లో స్టాం డర్డ్ లైఫ్ (మారిషస్ హోల్డింగ్స్).. 1.78 శాతం వాటా ను అమ్మేస్తున్నది. రూ.1,404 కోట్లకు ఈ మొ త్తాన్ని విక్రయిస్తున్నది. నాన్-రిటైల్ ఇన్వెస్టర్లకు శుక్రవారం, రిటైల్ ఇన్వెస్టర్లకు వచ్చే సోమవారం వాటాల అమ్మకం మొదలు కానున్నది. స్టాండర్డ్ లైఫ్ తరపున డీఎస్‌పీ మెర్రిల్ లించ్ ఈ లావాదేవీకి బ్రోకర్‌గా వ్యవహరిస్తున్నది. కాగా, మార్కెట్ రెగ్యులేటర్ సెబీ నిబంధనల ప్రకారం సంస్థలో మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ సాధన కోసమే స్టాండర్డ్ లైఫ్ ఈ వాటా విక్రయానికి దిగుతున్నదని హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. మొత్తం 3.60 కోట్ల ఈక్విటీ షేర్లు అమ్మకానికి రానుండగా, ఒక్కో షేర్ ప్రారంభ ధర రూ.390గా ఉన్నది.

# పసిడి వెలుగులు

ముంబై: దేశవ్యాప్తంగా పసిడికి మళ్లీ గిరాకి పెరిగింది. ధరలు తగ్గుముఖం పట్టడంతో పాటు ప్రస్తుత ం పెండ్లిళ్ల సీజన్ కావడంతో ఆభరణాలకు డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. ప్రపంచంలో అత్యధికంగా బంగారాన్ని వినియోగిస్తున్న భారత్..ప్రస్తుత సంవత్సరం తొలి మూడు నెలల్లో(జనవరి-మార్చి మధ్యకాలం) 159 టన్నులను దిగుమతి చేసుకున్నది.

అంతక్రితం ఏడాది ఇదే సమయంలో దిగుమతి చేసుకున్న 151.5 టన్నులతో పోలిస్తే 5 శాతం పెరిగినట్లు ప్రపంచ స్వర్ణ మండలి(డబ్ల్యూజీసీ) గురువారం విడుదల చేసిన తాజా నివేదికలో వెల్లడించింది. విలువ పరంగా చూస్తే వీటి విలువ 17 శాతం పెరిగి రూ.47,010 కోట్లుగా ఉన్నది. అంతక్రితం ఏడాది ఇది రూ.41,680 కోట్లు. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ బలోపేతం కావడం, దేశీయంగా ఆభరణాల ధరలు తగ్గుముఖం పట్టడం డిమాండ్ పెరుగడానికి ప్రధాన కారణమని విశ్లేషించింది. వీటిలో ఆభరణాల డిమాండ్ 5 శాతం పెరిగి 125.4 టన్నులకు చేరుకున్నది.

గడిచిన త్రైమాసికంలో 21 రోజులు పెండ్లిళ్ల సీజన్ కావడం డిమాండ్ పెరుగడానికి ప్రధాన కారణమని డబ్ల్యూజీసీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సోమసుందరం పీఆర్ తెలిపారు. మార్చి తొలి వారం నాటికి 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.32 వేలకు తగ్గింది. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా తనిఖీలను కట్టుదిట్టం చేయడంతో అక్రమ రవాణా నిలిచిపోయిందని, దీంతో సంఘటిత రిటైల్ రంగానికి ఊతమిచ్చినట్లు అయిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత మళ్లీ అక్రమ రవాణా పుంజుకునే అవకాశాలున్నాయని ఆయన హెచ్చరించారు. దేశీయ కరెన్సీ విలువ మరింత బలపడటం పెట్టుబడిదారులకు అధిక లాభాన్ని చేకూర్చిందన్నారు. అక్షయ త ృతీయ, పంటల కనీస మద్దతు ధర పెరుగడంతో ప్రస్తుత త్రైమాసికంలో పసిడికి డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నదని ఆయన అంచనావేస్తున్నారు. ఈ ఏడాదికి అంచనాలకుమించి వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అంచనాతో గ్రామీణ ప్రాంతాల్లో పసిడిని అత్యధికంగా కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు.

# ఈ-కుబేర్‌తో ఇక్కట్లు

### -ఆర్బీఐ రూపొందించిన సాఫ్ట్‌వేర్‌తో రాయితీల బదిలీలో ఇబ్బందులు



హైదరాబాద్: భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) రూపొందించిన ఈ-కుబేర్ సాఫ్ట్‌వేర్ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను, సబ్సిడీదారులను ఇబ్బందుల పాలు చేస్తున్నది. ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల నుంచి లబ్ధిదారులు రాయితీలు పొందే మొత్తాన్ని రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ (ఆర్టీజీఎస్) ద్వారా బదిలీ చేస్తారు. ఆర్బీఐ ఆదేశాలతో ఈ సాఫ్ట్‌వేర్‌ను గత మార్చి నుంచి అమ లు చేస్తున్నారు. దీంట్లో ఎవరికైనా నిధులను బదిలీ చేయాలంటే సంబంధిత వ్యక్తికి సంబంధించిన బ్యాంకు ఖాతా కేవలం నెంబర్లతోనే ఉండాలి. కానీ కొన్ని ప్రైవేట్ బ్యాంకులు ఖాతాల ముందు ఇంగ్లీష్ అక్షరాలను జోడిస్తున్నాయి. దీంతో ఇంగ్లీష్ అక్షరాలతో ఉన్న ఈ బ్యాంకు ఖాతాలకు నిధులను బదిలీ చేయడానికి సాఫ్ట్‌వేర్‌లో సమస్యలు తలెత్తుతున్నాయి. ఆర్బీఐ అనుమతితో కొనసాగుతున్న బ్యాంకుల్లో ఒక్కో బ్యాంకు ఒక్కో విధంగా అకౌంట్లను ఇస్తుంటుంది. వీటికి అనుగుణంగా సాఫ్ట్‌వేర్ రూపొందించాల్సి ఉండగా విరుద్ధంగా ఉండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆర్బీఐ పరిధిలోని బ్యాంకు అకౌంట్ల నెంబర్లకు అనుగుణంగా మార్పులు చేయకపోవడంతో ప్రభుత్వం నుంచి రాయితీలు పొందేవారు ఇబ్బందులపాలవుతున్నారు. దీనిపై పలు శాఖల అధికారులు ట్రెజరీ, ఆర్థిక శాఖ అధికారులను సంప్రదించినా ఈ సమస్యను ఆర్బీఐ పరిష్కరించాల్సి ఉండటంతో ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. ప్రస్తుతానికి వేరే మార్గం లేకపోవడంతో ప్రభుత్వం వద్ద నిధులు ఉన్నా... లబ్ధిదారులకు చేరడానికి స్థానిక అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు.

ఇంగ్లీష్ అక్షరాలు లేకుండా బ్యాంకు అకౌంట్ నెంబర్లు ఇచ్చే జాతీయ బ్యాంకుల్లో ఖాతాను తీసి వాటి వివరాలను పంపించాల్సిందిగా అధికారులు సూచిస్తున్నారు. ఇలాంటి వారు వందల సంఖ్యలో ఉంటారని అంచనా వేస్తున్నారు. దీనితో పాటుగా ఒకే వ్యక్తికి ఒక శాఖ నుంచి రెండు మూడు రకాల రాయితీలు బ్యాంకు అకౌంట్లలో జమ చేయాల్సి వస్తే వాటిని సాఫ్ట్‌వేర్ ఆమోదించడం లేదు. గత రెండు నెలలుగా ఈ సాఫ్ట్‌వేర్ బాధితులు అనేక మంది ఉన్నారు. ఆర్బీఐ స్పందించే సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని, లేకపోతే సాఫ్ట్‌వేర్‌ను అమలు చేసే నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలని వారంతా కోరుతున్నారు.

# చైతూ కోసం ఎదురుచూపులు



ప్రేమికుల మధ్య, భార్యాభర్తల బంధంలో ఎడబాటు భరించరానిదిగా ఉంటుంది. ప్రియసహచరులకు కొన్ని రోజులు దూరంగా ఉన్నా సరే రోజులు యుగాలుగా గడిచినట్లు అనిపిస్తుంది. అక్కినేని కోడలు సమంత కూడా ప్రస్తుతం అదే మనోస్థితిలో ఉంది. భర్త నాగచైతన్యను ఎంతగానో మిస్సవుతున్నానని ఈ అమ్మడు ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఓ పోస్ట్ అందరిని ఆకట్టుకుంటున్నది. ప్రస్తుతం సమంత పోర్చుగల్‌లో ఉంది. నాగార్జున నటిస్తున్న మన్మథుడు-2 చిత్రీకరణ కోసం ఆమె ఇటీవలే పోర్చుగల్‌కు వెళ్లింది. ఈ సినిమాలో సమంత అతిథి పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. చైతూ మాత్రం హైదరాబాద్‌లోనే ఉన్నారు. దీంతో తన భర్తకోసం ఆత ృతగా ఎదురుచూస్తున్నానంటూ సమంత ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. అందులో నా చైతూ కోసం ఎదురుచూస్తున్నాను అంటూ వ్యాఖ్యానించింది. దీనికి దిగాలుగా చూస్తున్న ఓ స్కెచ్ ఫొటోను జతచేసింది. ఇటీవల విడుదలైన మజిలీ చిత్రంతో నాగచైతన్య, సమంత మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తెలుగులో సమంత 96 రీమేక్‌లో శర్వానంద్ సరసన నటిస్తున్నది. ప్రేమ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని దిల్‌రాజు నిర్మిస్తున్నారు.

# నా మనసుకు నచ్చాలి



నేటితరం కథానాయికలంతా కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే మరోవైపు ప్రయోగాత్మక ఇతివ ృత్తాలు, ఛాలెంజింగ్ రోల్స్‌తో ప్రతిభను చాటుకుంటున్నారు. సినిమాల పరంగా తనకు అలాంటి పట్టింపులేవి లేవని చెబుతున్నది అంజలి. ప్రయోగాలు చేయడం కంటే వచ్చిన అవకాశాలతో సంత ృప్తి చెందుతానని చెబుతున్నది. ప్రస్తుతం తెలుగు చిత్రసీమకు దూరంగా ఉంటున్న ఆమె తమిళంలో బిజీగా ఉంది. తన సినీ ప్రయాణాన్ని గురించి ఆమె మాట్లాడుతూ కథాంశాలు, పాత్రల పరంగా నాకు ఎలాంటి కోరికలు లేవు. కల నెరవేరకపోతే నిరూత్సాహం ఆవహిస్తుంది. ప్రణాళికలు వేసుకుంటూ నటించడం నచ్చదు. అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటూ నా పాత్రకు న్యాయం చేయడానికే ప్రాధాన్యతనిస్తాను. సమయానికి అనుగుణంగా నా మనసుకు నచ్చిన సినిమాలు చేస్తున్నాను. కథలో నా పాత్రకే ప్రాధాన్యత ఉండాలి... నేనే అందరికంటే ఎక్కువగా తెరపై కనిపించాలని ఆలోచించను. పాత్ర నిడివి తక్కువైనా ప్రాధాన్యత ఉంటే చాలు. అంతకుమించి ఏమీ కోరుకోను అని తెలిపింది. ప్రస్తుతం తమిళంలో లీసా, సింధుబాద్, నాడోడిగల్-2తో పాటు మరో నాలుగు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నది అంజలి.

# చిత్రభాను



# రివ్యూ: నువ్వు తోపురా



'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్'లో నాగరాజ్ పాత్ర చేసి ప్రేక్షకులకు దగ్గరైన నటుడు సుధాకర్ కోమాకుల. ఆ తర్వాత ఆయన చేసిన రెండు చిత్రాలు మెప్పించలేకపోయాయి. 'నువ్వు తోపురా' అంటూ మూడో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈ సినిమా ప్రచార చిత్రాలు మరోసారి నాగరాజ్ పాత్రనే గుర్తు చేశాయి. మరి సినిమా ఎలా ఉందో తెలుసుకుందాం.

కథేంటంటే: సూరి (సుధాకర్ కోమాకుల) సరూర్ నగర్ కుర్రాడు. చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో తల్లి (నిరోషా) అన్నీ తానై పెంచుతుంది. బీటెక్ పూర్తి చేయకుండా, కుటుంబాన్ని పట్టించుకోకుండా స్నేహితులతో కలిసి తిరుగుతుంటాడు సూరి. రమ్య (నిత్య శెట్టి)ని చూసి ప్రేమలో పడతాడు. రమ్య ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిపోవడంతో సూరికి దూరమవుతుంది. ఇంతలో ఓ సాంస్క ృతిక కార్యక్రమంలో డప్పు వాయించడం కోసం సూరికి అమెరికా వెళ్లే అవకాశం వస్తుంది. అక్కడికి వెళ్లాక అతని జీవితంలో ఎలాంటి మార్పు వచ్చింది? బంధాల విలువ ఎలా తెలుసుకున్నాడు? అక్కడ బతకాల్సి రావడంతో అందుకోసం ఎలాంటి పోరాటం చేశాడు? సూరి, రమ్య ఒక్కటయ్యారా?తదితర విషయాల్ని సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

ఎలా ఉందంటే: సరూర్‌నగర్‌లో ఉన్నంతసేపు 'ఈ సూరి ఎవ్వరికీ ఒంగడు' అంటుంటాడు. అలాంటి కుర్రాడు అమెరికాకి వెళ్లాక అక్కడి పరిస్థితులు ఏం నేర్పించాయనేదే ఈ సినిమా కథ. అమ్మ, స్నేహితులు, మాత ృదేశం విలువ ఏంటో అమెరికాకు వెళ్లాక ఎలా అర్థమయ్యాయన్నది ఇందులో కీలకం. సరూర్నగర్ నేపథ్యంలోనే కథ ఆరంభమవుతుంది. గల్లీ కుర్రాళ్లతో కలిసి కథానాయకుడు చేసే అల్లరి.. ప్రేమలో పడ్డాక ప్రేయసి వెంట పడుతూ చేసే సందడి, రమ్య తల్లిదండ్రులతో పెళ్లి గురించి మాట్లాడే సన్నివేశాలు సరదా సరదాగా సాగిపోతాయి. అతడు అమెరికాకు వెళ్లాక కథ ఆసక్తిని రేకెత్తిస్తుంది. పెద్దగా చదువుకోని ఒక గల్లీ కుర్రాడు దేశం కాని దేశానికి వెళ్లడం, అక్కడే తలదాచుకోవాల్సి రావడం, అందుకోసం అతను పడే కష్టం, ఆ ప్రయాణంలో అనూహ్యంగా చోటుచేసుకునే మలుపులు ప్రేక్షకుడిని కథలో లీనం చేస్తాయి. మధ్యలో వినోదం, సెంటిమెంట్ పండటం సినిమాకు కలిసొచ్చే విషయం. 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్'తో పరిచయమైన సుధాకర్ కోమాకుల అందులో నాగరాజ్ పాత్రలో తెలంగాణ యాస మాట్లాడుతూ సందడి చేశాడు. మరోసారి అలాంటి పాత్రలోనే కనిపించడంతో ఆ నేపథ్యంలో మంచి వినోదం పండింది. కథని నడిపించిన విధానంలోనే దర్శకుడు తడబడ్డాడు. నాయకానాయికలు ప్రేమలో పడే సన్నివేశాల్ని, కథానాయకుడి కష్టాల్ని, ఆయన కుటుంబం నేపథ్యంలో భావోద్వేగాల్ని బలంగా చూపించలేకపోయాడు దర్శకుడు. పతాక సన్నివేశాలు కూడా సాదాసీదాగా అనిపిస్తాయి. వరుణ్ సందేశ్ ఇందులో ఓ కీలక పాత్రలో మెరుస్తారు. కథానాయకుడితో కలిసి ఆయన చేసే సందడి ఆకట్టుకుంటుంది.

ఎవరెలా చేశారంటే: సరూర్‌నగర్ సూరి పాత్రలో సుధాకర్ కోమాకుల చేసిన సందడి సినిమాకి ప్రధాన ఆకర్షణ. ఆయన బస్తీ కుర్రాడిలాగే కనిపించాడు. సంభాషణలు చెప్పిన తీరు, పాత్రలో ఒదిగిపోయిన విధానం ఆకట్టుకుంటుంది. నిత్యా శెట్టి తన పాత్ర పరిధి మేరకు చక్కగా నటించింది. నిరోషా మధ్య తరగతి తల్లి పాత్రలో ఒదిగిపోయారు. కానీ ఆ పాత్రని బలంగా తీర్చిదిద్దడంలో దర్శకుడు విఫలమయ్యాడు. వరుణ్ సందేశ్ చాలా రోజుల తర్వాత తెరపై కనిపించాడు. ఆయన పాత్ర ప్రేకకులకు సర్‌ప్రైజింగ్‌గా అనిపిస్తుంది. అమెరికాకు చెందిన పలువురు నటులు తెరపై కనిపిస్తారు. సాంకేతికంగా సినిమా ఫర్వాలేదనిపిస్తుంది. అమెరికా అందాల్ని బాగా చూపించారు. అజ్జు మహాకాళి సమకూర్చిన కథ, సంభాషణలు సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి.

## కార్తికేయ సీక్వెల్?



నిఖిల్, స్వాతి జంటగా చందు మొండేటి దర్శకత్వంలో రూపొందిన కార్తికేయ(2014) చిత్రం చక్కటి విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. సుబ్రహ్మణ్యస్వామి దేవాలయానికి సంబంధించిన రహస్యం నేపథ్యంలో సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం ప్రేక్షకుల్ని మెప్పించింది. తాజాగా ఈ సినిమాకు సీక్వెల్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో నిఖిల్, స్వాతి తిరిగి జోడీ కట్టబోతున్నారు. చందు మొండేటి దర్శకత్వ బాధ్యతలు వహిస్తారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన పూర్వ నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఓ గ్రామం నేపథ్యంలో కార్తికేయ కథ నడుస్తుంది. కాగా సీక్వెల్‌ను కుంభమేళా బ్యాక్‌గ్రౌండ్‌లో భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి లొకేషన్లలో చిత్రీకరణ జరుపబోతున్నారని తెలుస్తున్నది.

# మారుతి దర్శకత్వంలో..!



చిత్రలహరి విజయంతో ఉత్సాహంతో వున్న సాయితేజ్ తాజాగా కొత్త చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం ప్రభాస్‌తో సాహో చిత్రాన్ని నిర్మిస్తున్న యువీ క్రియేషన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తోంది. తొలుత ఈ సినిమాను గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించాలనుకున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్‌ని నిర్మించడానికి యువీ క్రియేషన్స్ సంస్థ ఆసక్తిని చూపించడంతో ఈ సంస్థతో కలిసి గీతా ఆర్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. ఈ చిత్రానికి మారుతి దర్శకత్వం వహించనున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్‌కు తుదిమెరుగులు దిద్దుతున్న మారుతి ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాల్ని త్వరలోనే వెల్లడించనున్నట్లు తెలిసింది.

# ప్రతీ కార్యకర్తా సైనికునివలే పనిచేసి పార్టీ పూర్వవైభవానికి కృషి చేయండి

## రాష్ట్రానికి హోదా ఇచ్చితీరుతాం .. స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

## ఏఐసీసీ సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్



విశాఖపట్నం: రాహుల్ గాంధీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే రాష్ట్రానికి ప్రత్యేఖ హోదాతో పాటు విభజన హామీలు అమలు చేసి తీరుతామని ఏఐసీసీ సెక్రటరీ క్రిస్టోఫెర్ తిలక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర పార్టీ నాయకులతో శుక్రవారం విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన హామీలు అమలు చేయకుండా దేశ ప్రధాని మోడీ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. రాష్ట్ర విభజన తరువాత ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ అంటే ఎంతో అభిమానం ఉందని, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, వైఎస్ఆర్ పార్టీలకు తమ పార్టీ అభ్యర్థులు పోటీ ఇచ్చారన్నారు. త్వరలో జరగనున్న జీవీఎంసీ ఎన్నికలతో పాటు పంచాయితీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాల న్నారు. ప్రతి కార్యకర్త సైనికులవలే పనిచేసి పార్టీ పూర్వవైభవాన్ని తీసుకురావాలనీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెసకు ప్రజలు పట్టం కట్టనున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేరాడ రమణి కుమారి, జిల్లా ఇన్ చార్జి యడ్ల ఆదిరాజు, పీసీసీ కార్యదర్శి సొడదాసి సుధాకర్, తూర్పు ఇన్ చార్జి వజపర్తి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### జగన్, విజయసాయి రెడ్డిలను విమర్శించే

# నైతిక స్థాయి నాగబాబుకు లేదు

## వైఎస్సార్సీపీ యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షుడు కొండ రాజీవ్ గాంధీ




డాబా గార్డెన్స్ : ఆంధ్రప్రదేశ్ కు కాబోయే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ విజయసాయిరెడ్డి లను నోటికి వచ్చినట్లు విమర్శిస్తూ పవన్ మెప్పు కోసం ప్రయత్నిస్తున్న నాగబాబుకు జగన్, విజయసాయి రెడ్డి లను విమర్శించే నైతిక స్థాయి లేదంటూ వైఎస్సార్సీపీ యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షుడు కొండ రాజీవ్ గాంధీ దుయ్యబట్టారు. శుక్రవారం నగర వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజీవ్ గాంధీ మాట్లాడుతూ విజయ్ సాయి రెడ్డి ట్వీట్స్ వల్ల తమ బాగోతాలు బయటపడతాయనే భయంతో నాగబాబు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. జగన్ పై అవినీతి విషప్రచారాన్ని వీవి. లక్ష్మీనారాయణ, పవన్ ,నాగబాబులు చేస్తున్న రాజకీయ ఎత్తుగడగానే ప్రజలందరూ చూస్తారన్నారు. పవన్ కళ్యాణ్ సినిమా రంగం నుంచి వచ్చిన వ్యక్తి అయినప్పటికీ ప్రస్తుతం డైరెక్టర్ వర్మ తీసిన లక్ష్మీస్ ఎన్టీఆర్ సినిమాను చంద్రబాబు అడ్డుకుంటున్నా నోరు మెదపడం లేదని ఇది ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజలందరూ ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో జగన్ కు పట్టం కట్టేందుకు వార్ వన్ సైడ్ గా చేశారన్నారు. పవన్ కళ్యాణ్, నాగబాబులు ఏసీ రూముల్లో పుస్తకాలు చదువుకునేందుకు తప్ప, ప్రజా సమస్యలను తీర్చడానికి పనికిరారని రాజీవ్ గాంధీ ఈ సందర్భంగా చెప్పారు. పవన్ కళ్యాణ్ ని ఎవరైనా విమర్శిస్తే నాగబాబుకు కోపం ముంచుకొస్తోందని, మరి మహా నాయకుడు అయిన జగన్ను విమర్శిస్తే తాము ఊరుకుంటామా అంటూ కొండ రాజీవ్ గాంధీ హెచ్చరించారు. పవన్ ,వీవి. లక్ష్మీనారాయణ, నాగబాబు మాటలు చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్ సీపీ విశాఖ పార్లమెంట్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రెయ్యి వెంకటరమణ, వైకాపా నాయకులు శివరామక ృష్ణ ,విజయ్, ప్రసాద్ తదితరులు పాల్గొని నాగబాబు జగన్ పై చేస్తున్న అనుచిత విమర్శలను తీవ్రంగా ఖండించారు.

# ప్రగతి నిర్దేశికులు సైకాలజిస్టులు

- ఫోరెన్సిక్ సైకాలజీతో నేరాలకు అడ్డుకట్ట
- ఏయూలో ఫోరెన్సిక్ సైకాలజీపై ప్రత్యేక సదస్సు
- ముఖ్య అతిథిగా లండన్ కళాశాల డైరెక్టర్ నిమ్మగడ్డ శేషగిరిరావు



ఆంధ్రా యూనివర్శిటీః సమాజాభివృద్ధిలో సైకాలజిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నారని ఆంధ్రాయూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గొల్లపల్లి నాగేశ్వరరావు కొనియాడారు. శుక్రవారం ఏయూ సైకాలజీ విభాగంలో ఫోరెన్సిక్ సైకాలజీ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు వీసీ నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ప్రస్తుతం సైకాలజిస్టు లతోనే అనేక రకాల మానసిక సమస్యల పరిష్కారానికి అవకాశం కలుగుతుందన్నారు. దేశ విదేశాల్లో సైకాలజిస్టులు పాత్రను ప్రశంసించారు. ఈ సదస్సుకు ప్రత్యేక అతిధిగా హాజరైన లండన్ రాయల్ కాలేజ్ (యునైటెడ్ కింగ్డమ్) డాక్టర్ నిమ్మగడ్డ శేషగిరి రావు ఫోరెన్సిక్ సైకియాట్రిస్టులు సాధించిన ప్రగతిని వివరించారు. ఫోరెన్సిక్ సైకియా ట్రస్టుల ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చునని, విదేశాల్లో ఏ తరహా సేవలందిస్తున్నారో న్నది తెలియజేశారు. కార్యక్ర మానికి అధ్యక్షత వహించిన సైకాలజీ విభాగం అధిపతి, సీనియర్ ప్రొఫెసర్ ఎం.వి.ఆర్.రాజు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ దేశాల్లో సైకాలజి స్టులు అద్భుతమైన ప్రగతి సాధిస్తున్నారన్నారు. భవిష్యత్తులో భారతదేశంలో కూడా సైకాలజిస్టుల సంఖ్య పెరగాలన్నారు. ఫోరెన్సిక్ సైకియాట్రస్టులు సాధించిన ప్రగతి అద్భుతమన్నారు. అనంతరం వీసీ, ఎం.వి.ఆర్.రాజు, విద్యార్థుల చేతులు మీదుగా నిమ్మగడ్డను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఏయూ సైకాలజీ విభాగం విద్యార్థి సమన్వయకర్తగా వ్యవహరించారు.

చదవండి
చదివించండి
విజయభాను

# కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

కామారెడ్డి : కామారెడ్డిలో ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్ గౌడ్ తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. దీంతో ఆయనను కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంటనే తోటి కానిస్టేబుల్స్ స్పందించి ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో వరుస ఎన్నికల దృష్ట్యా బందోబస్తు నిర్వహణలో ఉండటంతో ఒత్తిడికి లోనయి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారా? లేక ఏవైనా కుటుంబ సమస్యలా? అని తేలాల్సి ఉంది. అయితే పని ఒత్తిడే ఆయన ఆత్మహత్యకు కారణమని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఆయన తన ఛాతీ భాగంలో రివాల్వర్‌తో పేల్చుకున్నారని, ఆ రివాల్వర్‌ను తొలగించే పనిలో ఉన్నామని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం శ్రీనివాస్ గౌడ్ ఆరోగ్యం బాగానే ఉందని, మరింత మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అమేఠీ ప్రజలకు రాహుల్ భావోద్వేగపు లేఖ

అమేఠీ: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఉత్తర్ ప్రదేశ్‌లోని తన నియోజకవర్గమైన అమేఠీ వాసులకు భావోద్వేగపూరిత లేఖ రాశారు. మే 6న జరిగే ఎన్నికల్లో మరోసారి ఓటు వేసి తనను గెలిపించాలని దానిలో కోరారు. కేంద్రంలో తాము అధికారంలోకి రాగానే భాజపా నిలిపివేసిన పథకాలన్నింటిని మళ్లీ అమలు చేస్తామని వెల్లడించారు.

నా అమేఠీ కుటుంబ సభ్యులారా అంటూ ఆ లేఖను ప్రారంభించిన రాహుల్..కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భాజపా ప్రభుత్వం నిలిపివేసిన పథకాలన్నింటిని మళ్లీ అమలు చేస్తానని అమేఠీ ప్రజలకు హామీ ఇస్తున్నా. నన్ను మళ్లీ మీ కుటుంబంలో చేర్చుకునేందుకు మే 6న పెద్ద సంఖ్యలో ఓటు వేయండి అని ప్రజలను కోరారు. నిజాయతీ, సమగ్రత, నిరాడంబరత అమేఠీ ప్రజల బలమని దానిలో పేర్కొన్నారు. సమన్యాయం, సత్యం వైపు నిలబడే ధైర్యాన్ని తనకు ఈ ప్రాంత ప్రజలు అందించారన్నారు. భాజపా అబద్ధాలు చెప్పడమే లక్ష్యంగా పెట్టుకుందని విరుచుకుపడ్డారు. ప్రస్తుతం దేశంలో రెండు సిద్ధాంతాలున్నాయని.. రైతులు, యువత, మహిళలు, బలహీన వర్గాల వైపు కాంగ్రెస్ ఉండగా, భాజపా మాత్రం 20 మంది వ్యాపారవేత్తల కోసం పనిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమేఠీ కాంగ్రెస్ కంచుకోట. ఇక్కడ రాహుల్‌కు పోటీగా భాజపా అభ్యర్థి, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పోటీ పడుతున్నారు.

# ఉత్తరంలో విజయం మనదే

## వైకాపా కార్యకర్తల సమావేశంలో కెకె రాజు



విశాఖ సిటీః బాలయ్య శాస్త్రి లేఔట్‌లో గల విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తలతో ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో బూత్‌ల వారి పోలింగ్ వివరాలు గురించి చర్చించారు. ఈ ఎన్నికల్లో వైకాపా విజయం తథ్యమని దీమా వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి , పైడి రమణ, దుప్పలపూడి శ్రీనివాస్, జి.రమణా రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరంలో పారిశుధ్య లోపం



అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం స్దానిక వెలంపేట పాత హీరాహోండా షోరూమ్ వీధిలో గత కొన్ని రోజులుగా పంచాయతీ వారు వేసిన చెత్త కుండీలు నిండి చెత్త పూర్తిగా రోడ్డుమీదకు రావడంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

అదేవిధంగా స్దానిక డ్రైనేజీ కాలవలు కూడా పూర్తిగా చెత్తతో నిండిపోవడంతో వాటి మీద దోమలు చేరడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. స్దానికులు గత వారం రోజులుగా పంచాయతీ వారికి ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడు లేరని అక్కడ స్దానికులు వాపోతున్నారు. దీని వలన అక్కడ దోమలు ఎక్కువై ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఇప్పటికైనా పంచాయతీ వారు స్పందించి వెంటనే అక్కడ నుండి చెత్తను తొలగించాలని స్దానికులు కోరుచున్నారు.

# భీతావహంగా ఫోని

- గంటకు 200-240కి.మీ వేగంతో గాలులు
- ఒడిశా, ఉత్తరాంధ్రలోనూ భారీ వర్షాలు

పూరీ: ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరాలలో భీతావహ వాతావరణం సృష్టించిన ఫొని తుపాను ఆంధ్రా తీరం దాటి ఒడిశాలోకి ప్రవేశించింది. తీరం దాటే సమయంలో ఒడిశాలోని పూరీలో తుపాను పెను బీభత్సాన్ని సృష్టించింది. గంటకు 200-240కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. ఈ పెనుగాలులకు తీర్రపాంతాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. మరోవైపు ఈ తుపాను ప్రభావంతో ఒడిశా, ఉత్తరాంధ్రలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి.

## విశాఖలో నాటుబాంబు పేలి అప్పలసూరికి గాయాలు

విశాఖపట్నం: జిల్లాలోని ఆరిలోవ పీఎస్ పరిధిలోని కృష్ణానగర్‌లో నాటుబాంబు పేలింది. ఈ ఘటనలో అప్పలసూరి అనే వ్యక్తికి గాయాలయ్యాయి. పందులు పట్టుకునేందుకు అమర్చిన నాటు బాంబులు తయారుచేస్తుండగా నాటుబాంబు పేలింది. ప్రమాదంలో గాయపడ్డ సూరిని అత్యవసర చికిత్సకై హుటాహుటిన స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించి వైద్య అందిస్తున్నారు. ఈ ఘటనలో అప్పల సూరి భార్యకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరూ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# ప్రొబెషనరీ సబ్-ఇన్ స్పెక్టర్స్‌కు పదోన్నతి



విశాఖ క్రైంః ఏప్రిల్ 17, 2019 నుండి సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్, విశాఖపట్నం సీటీ సందు ట్రైనింగ్ పొందుతున్న 21 మంది ప్రొబెషనరీ సబ్-ఇన్ స్పెక్టర్స్‌కు సిటీలో గల వివిధ సబ్-డివిజన్‌లలోని పోలీస్ స్టేషన్‌లకు పోస్టింగ్స్‌ను ఇస్తూ విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ మహేష్ చంద్ర లడ్డా ఆదేశాలతో సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో 21 మంది ప్రొబెషనరీ సబ్-ఇన్ స్పెక్టర్స్‌కు ఆర్డర్ కాపీస్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎమ్. రవీంద్రనాద్ బాబు, డి.సి.పి, అద్నాన్ నయీం, కె. శ్రీనివాసు రావు, అడిషనల్ కమీషనర్ ఆఫ్ పోలీస్ (స్పెషల్ బ్రాంచి), ఎ. వెంకట రమణ, ప్రిన్సిపల్/ అడిషనల్ కమీషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్), సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్, డా. బి.మల్లేశ్వర రావు, వైస్-ప్రిన్సిపల్/ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ మరియు సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఎస్సైలు డి.కొండల రావు, పి.రాజు మరియు సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com